


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 10 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 224 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పోలీసుల అదుపులో కౌశిక్ రెడ్డి

కరీంనగర్,నవంబర్9(:( కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ నియోజక వర్గంలో దళిత బంధు రెండో విడత రాని వాళ్లు తనకు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన వారితో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ధర్నాకు కౌశిక్ రెడ్డి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, దళితుల మధ్య తోపులాట చోటు చేసుకుంది.



## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

చెన్నై, నవంబర్ 9 అక్షరంన్యూస్)

: బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా శ్రీలంక తీరం వైపు నెమ్మదిగాకదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 11, 13 తేదీల్లో చెన్నై, చెంగల్పట్టు కాంచీపురం, తిరువళ్లూరు, రామనాథపురం, పుదుకోట, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, మైలాడుదురై, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలోనూ పలుచోట్ల కుండపోతగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 12న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశి, విరుదునగర్, మదురై, శివగంగ, రామనాథపురం, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కడలూరు, మైలాడుదురై తదితర జిల్లాల్లో చెదురుముదురుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు.

# ప్రధాని మోడీ అబద్ధాల ప్రచారం ఆపాలి

- నిజాలు చెబుతూనే ఉంటాం
- మహారాష్ట్ర ప్రచారంలో సిఎం రేవంత్



ముంబై,నవంబర్9అక్షరంన్యూస్)

మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# కుల గణనపై మీ వైఖరేంటి

- మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా
- ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్, నవంబర్9అక్షరంన్యూస్)

కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం.



కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి.. వీలయితే సపోర్ట్ చేయాలి' అని మంత్రి పొన్నం ప్రబాకర్ అన్నారు. 'మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ అన్నట్లు కులగొట్టిన ప్రాంతాలకు వస్తాం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు, వారిచ్చిన గ్యారంటీలు ఏమయ్యాయి. ముందుగా చెప్పాలి. కిషన్ రెడ్డి ఏవిధంగా హైదరాబాద్‌కు ఉపయోగపడుతున్నారో టవర్ సర్కిల్ దగ్గర చర్చకు సిద్ధమా అంటే సప్పుడు చేయలేదు. జైలు కట్టినం కేసీఆర్ కుటుంబం అంతా జైలుకే అని బండి సంజయ్ అన్నారు. కేటీఆర్‌ని పామ్‌హౌస్ కేసులో ఎందుకు అరెస్ట్ చేయట్లేదని బండి సంజయ్ అంటున్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని మేము అరెస్ట్ చేయం. కేటీఆర్ , కేసీఆర్, హరీష్ రావులను అరెస్ట్ చేస్తామని మేము అనలేదు. పదేళ్లు అధికారంలో ఉండి ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ పట్టింది మీరు కాదా. రాష్ట్ర ప్రయోజనాల కోసం రాబోయే పార్లమెంట్ సెషన్‌లో ఢిల్లీకి వెళ్లి కొట్లాడతాం. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉండక పోతే మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు.



## నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు

**ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ**

**భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ**

హైదరాబాద్,నవంబర్9అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రలజకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భేటీ అనంతరం భట్టి మాట్లాడుతూ.. 'ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఉస్మానియా ఆస్పత్రి, స్పోర్ట్స్ వర్సిటీకి శంకుస్థాపన చేస్తాం. 28న పారామెడికల్, 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభిస్తాం

## రతన్ టాటా లేని లోటు కనిపిస్తుంది

- వ్యాపారాలతోనే కాదు ప్రేమ, ఆప్యాయత, పర్యావరణ, దాతృతం చూపిన రతన్‌టాటా
- భారత పరిశ్రమలకు ఆయన ఎప్పుడూ ఆదర్శమే
- రతన్‌టాటాపై ప్రధాని మోదీ ఆర్టికల్

న్యూఢిల్లీ, నవంబర్ 9 అక్షరంన్యూస్)

: టాటా సంస్థల అధినేత రతన్ టాటా మృతిచెంది నెల రోజులు కావస్తున్న ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ.. ఓ ఆర్టికల్ రాశారు. సమాజంలోని అన్ని రంగాలు రతన్ టాటా లేని లోటును ఫీలవుతున్నాయన్నారు. సీజనల్ వ్యాపారవేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, ప్రొఫెషనల్స్ ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటిస్తున్నట్లు చెప్పారు. పర్యావరణం, దాతృత్వం పట్ల శ్రద్ధ ఉన్నవాళ్లు కూడా రతన్ మృతితో విషాదంలో ఉన్నట్లు రాశారు. ఈ దేశంలోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా రతన్ మరణం అందర్నీ కలిచివేసిందన్నారు. యువతకు రతన్ ప్రేరణగా నిలిచారన్నారు. భారతీయ సంప్రదాయాలను ఎందరికో



పరిచయం చేశారని, సమగ్రతకు.. సేవకు ఆయన కట్టుబడి ఉన్నట్లు మోదీ తెలిపారు. రతన్ నాయకత్వంలో టాటా గ్రూపు కొత్త తీరాలకు వెళ్లిందన్నారు. విశ్వాసం, గౌరవం, నమ్మకాన్ని ఆ సంస్థ పొందిందన్నారు. సాధించిన ఘనతల పట్ల ఆయన వినయంగా ఉండేవారన్నారు. మరొకరి ఆశయాలకు మద్దతు ఇవ్వడం ఆయన ఉత్తమ లక్షణమన్నారు. భారత్‌లో స్టార్టప్ వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంతో రతన్ టాటా మెంటర్‌గా వ్యవహరించినట్లు ప్రధాని మోదీ తెలిపారు. స్టార్టప్‌లకు ఊతం ఇవ్వడం వల్ల.. ఆవిష్కరణలు, పారిశ్రామీకరణల్లో కొత్త సంస్కృతి ఏర్పడిందన్నారు. రతన్ చూపిన పాజిటివ్ సంకేతం .. రాబోయే దశాబ్దాల్లో ఇండియాను మరింత తీర్చిదిద్దుతుందని ఆశిస్తున్నట్లు మోదీ పేర్కొన్నారు.

# చిత్రోదయం



## ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం..

దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు. కన్నడ సినీరంగంలో పేరెన్నికగన్న ప్రతిష్టాత్మక చిత్ర నిర్మాణ సంస్థ హెూంబలే ఫిల్మ్స్. ఇప్పటికే వారు నిర్మిస్తున్న 'సలార్ 2'లో నటిస్తున్నారు ప్రభాస్. ఈ సినిమా తర్వాత 'హెూంబలే' నుంచి వచ్చే మరో రెండు సినిమాల్లో ఆయన నటించేందుకు ఒప్పందం కుదిరింది. ఆ సినిమాలేంటి? దర్శకులెవరు? తదితర అంశాలపై త్వరలోనే క్లారిటీ రానుంది. అయిదు సినిమాలు ప్రస్తుతం నిర్మాణంలో ఉండగా, మరో రెండు సినిమాలకు ప్రభాస్ సైన్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.




## అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా



టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు.

ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళ్తున్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్మందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.





## ఒకప్పుడు అగ్ర కథానాయికలు రెండు, మూడు షిఫ్ట్‌ల్లో పనిచేసేవారు

తమ వల్ల సినిమా షెడ్యూల్స్‌కు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకునేవారు. ఇప్పుడు అలాంటి అంకితభావం ఉన్న నాయికలు చాలా అరుదనే చెప్పాలి. ప్రస్తుతం కన్నడ భామ రష్మిక మందన్న సైతం అదే తరహాలో రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తూ బిజీగా ఉంది. ఆమె కథానాయికగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'పుష్ప-2' డిసెంబర్ 5న విడుదలకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో రష్మిక మందన్న ఈ సినిమా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. అదే సమయంలో ఆమె సల్మాన్‌ఖాన్ సరసన నటిస్తున్న 'సికందర్' సినిమా షూటింగ్ సైతం ప్రస్తుతం హైదరాబాద్‌లోనే జరుగుతున్నది. ఈ సినిమాల కోసం రెండు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్నదట రష్మిక మందన్న. 'పుష్ప' చిత్రంలో ఆమె పోషించిన శ్రీవల్లి పాత్రకు యువతరంలో మంచి క్రేజ్ దక్కింది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌లో ది బెస్ట్ పర్‌ఫార్మెన్స్ ఇవ్వాలనే తపనతో పనిచేస్తున్నదట రష్మిక. వర్క్ విషయంలో ఆమె అంకితభావాన్ని చూసిన యూనిట్ సభ్యులు ఫిదా అవుతున్నారట. ప్రస్తుతం రష్మిక మందన్న తెలుగులో కుబేర, రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్ చిత్రాలతో బిజీగా ఉంది.

## మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు !?



ఒకప్పటితో పోల్చి చూస్తే ఇప్పుడు క్రికెట్లో ఎన్నో రకాల మార్పులు వచ్చాయి అన్న విషయం తెలిసిందే. క్రికెట్లో అధునాతన టెక్నాలజీని అందుబాటులో రావడంతో ఆ టెక్నాలజీని ఉపయోగించుకుని మరింత ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నారు. అదే సమయంలో ఆటగాళ్ల విషయంలో ఎప్పటికప్పుడు కఠినమైన రూల్స్ కూడా తీసుకురావడం చేస్తూ ఉంటుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ క్రికెట్లో ఒక సరికొత్త ట్రెండ్ కొనసాగుతోంది. ఏకంగా ప్రతి దేశానికి చెందిన క్రికెట్ బోర్డు తమ దేశంలో మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమిస్తుంది. ఒకప్పటిలా మూడు ఫార్మాట్లకు కలిపి ఒకే కెప్టెన్ ఒకే కోచ్ ఉండడం అస్సలు ఎక్కడ చూడలేకపోతున్నాము. అన్ని దేశాల క్రికెట్ జట్లకు కూడా మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లు ముగ్గురు ప్రత్యేకమైన హెడ్ కోచ్ కూడా ఉండడం జరుగుతూ ఉంది. అయితే టీమిండియా మాత్రం ఇలాంటి ధోరణికి ఇప్పుడిప్పుడే అలవాటు పడుతుంది. మొన్నటికి మొన్నటి టి20 ఫార్మాట్ కు సూర్య కుమార్ యాదవ్ ను.. టెస్ట్ వన్డే ఫార్మాట్లకు రోహిత్ శర్మని కెప్టెన్ గా కొనసాగించింది. అయితే మూడు ఫార్మాట్లకు ఒకే హెడ్ కోచ్ ఉండేలా చూసుకుంది. కానీ ఇప్పుడు బీసీసీఐ ఈ విషయంలో సంచలన నిర్ణయం తీసుకుంది అన్నది తెలుస్తుంది. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు హెడ్ కోచ్లను నియమించాలని బిసిసిఐ ఆలోచనలు ఉందట. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా భారత్ ఓడిపోతే టెస్టులకు టి20 లకు వన్డేలకు వేరువేరుగా హెడ్ కోచ్లను నియమించాలని భావిస్తున్నట్లు ఒకటాక్ ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. కాగా భారత క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు వైట్ బాల్ రెడ్ బాల్ జట్లకు బీసీసీఐ వేరువేరు ప్రత్యేకమైన హెడ్ కోచ్ లను ఎన్నడూ నియమించలేదు అని చెప్పాలి.

# క్రీడోదయం

## బంగ్లాదేశ్ నడ్డి విరిచిన డేంజరస్ స్పిన్నర్..



శారజాలో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై అఫ్గానిస్తాన్ 92 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. 18 ఏళ్ల యువ క్రికెటర్ అల్లా గజన్‌ఫర్ 6 వికెట్లు పడగొట్టి ఈ విజయానికి కీలక పాత్ర పోషించాడు.

అతను కేవలం 6.3 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయడం విశేషం. అతని అద్భుత బౌలింగ్‌తో బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్, లోవర్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. అల్లా గజన్‌ఫర్ స్పిన్ మంత్రజాలం రెండు భాగాలుగా విడిపోయింది. కానీ అతని చివరి 2.3 ఓవర్లు బంగ్లాదేశ్‌కు కష్టకాలం మొదలుపెట్టాయి. ఈ 14 బంతుల్లో అతను 5 వికెట్లు పడగొట్టడంతో బంగ్లాదేశ్ 132/3 నుంచి కేవలం 143 పరుగులకు ఆలౌటైంది. ఈ అనూహ్య పతనంలో బంగ్లాదేశ్ చివరి 7 వికెట్లను కేవలం 4 ఓవర్లలో 11 పరుగులకు కోల్పోయింది. అల్లా గజన్‌ఫర్ అద్భుత ప్రదర్శనతో అఫ్గానిస్తాన్ అద్భుత విజయాన్ని సాధించింది. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య వన్డే మ్యాచ్‌లో అల్లాహ్ ఘజనఫర్ యువ ఆఫ్‌స్పిన్నర్ అద్భుతమైన ప్రదర్శనకు అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన తీసిన 6 వికెట్లు అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన వన్డే మ్యాచ్‌ల చరిత్రలో ఒక కొత్త రికార్డు. ఇంతకు ముందు ఈ రికార్డు బంగ్లాదేశ్‌కు చెందిన షకిబ్ అల్ హసన్ పేరిట ఉంది. ఆయన 2019 వరల్డ్ కప్‌లో సౌతాంప్టన్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి ఈ రికార్డును సృష్టించారు. అఫ్గానిస్తాన్ తరఫున మొహమ్మద్ నబి బంగ్లాదేశ్‌కు చెందిన నజ్ముల్ హెూస్సెయిన్ షాంటోను 47 పరుగులకు అవుట్ చేసిన తర్వాత, అల్లాహ్ ఘజనఫర్ బౌలింగ్‌కు వచ్చారు. ఆయన వెంటనే మెహిదీ హసన్‌ను అవుట్ చేసి బంగ్లాదేశ్ జట్టుపై ఒత్తిడి పెంచారు. ఆ తర్వాత ఆయన ముషఫిఖుర్ రహీమ్‌ను స్టంపింగ్ ద్వారా, రిషాద్ హెూస్సెయిన్‌ను ఎల్బీడబ్ల్యూగా, తస్కిన్ అహ్మద్‌ను గోల్డెన్ డక్‌గా అవుట్ చేసి బంగ్లాదేశ్ జట్టును కుంగదీశారు. చివరగా షరీఫుల్ ఇస్లాంను అవుట్ చేసి తన వికెట్ల సంఖ్యను ఆరుకు చేర్చారు. అల్లాహ్ ఘజనఫర్ అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టుకు ఒక కొత్త ఆశగా మారుతున్నాడు. ఎత్తైన శరీరం, కుడి చేతితో విసరే ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తో ప్రత్యేకత కలిగిన అల్లా గజన్‌ఫర్, 2024 మార్చిలో అయర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. తన మొదటి రెండు మ్యాచ్‌లలో వికెట్లు పడగొట్టలేక పోయినప్పటికీ, సెప్టెంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులకు 3 వికెట్లు తీసి అద్భుత ప్రదర్శన చేశాడు. ఆ మ్యాచ్‌లో రెండు మెయిడెన్ ఓవర్లు కూడా వేశాడు. అల్లా గజన్‌ఫర్ తన అన్ని వన్డే మ్యాచ్‌లు శారజాలోనే ఆడాడు. ఆరు మ్యాచ్‌లలో 10 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌పై తాను చేసిన అద్భుత ప్రదర్శన అతని కెరీర్‌లో ఒక మలుపు. అతను అఫ్గానిస్తాన్ క్రికెట్ జట్టు భవిష్యత్‌లో టాలెంటెడ్ స్టార్ గా మారే అవకాశం ఉంది.



## గంభీర్‌పై బీసీసీఐకి ఫిర్యాదు చేసిన ప్లేయర్లు!

టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మరో సమస్య ఎదురైంది. భారత జట్టులో కొందరు ఆటగాళ్లు గౌతమ్ గంభీర్ అభిప్రాయాలు, వ్యూహాలతో ఏకీభవించట్లేదు. ఈ విషయంపై బీసీసీఐకి ఫిర్యాదు కూడా వెళ్లింది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో ఘోరపరాజయానికి గంభీర్‌ను బాధ్యుడిని చేస్తున్న తరుణంలో.. ఈ కొత్త అలజడి అతని కోచ్ పదవికే ఎసరు పెట్టేలా ఉంది. భారత జట్టుకు వైట్ బాల్-రెడ్ బాల్‌కు వేర్వేరుగా కోచ్‌లను నియమించే యోచనలో బీసీసీఐ ఉంది. 91 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలో స్వదేశంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కు గురైన సంగతి తెలిసిందే. కివీస్‌తో టెస్టు సిరీస్‌ను 0-3తో కోల్పోయి ఈ అపకీర్తి మూటగట్టుకుంది. ఈ ఘోర పరాభవంపై బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నలు సంధించారు. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది. అయితే సమీక్షతో సంబంధం లేకుండా గంభీర్‌పై బీసీసీఐకి భారత జట్టులోని కీలక ఆటగాళు ఫిర్యాదు చేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆటగాళ్ల పేర్లను పేర్కొనకుండా జట్టులోని ప్రధాన సీనియర్లు అని తెలిపాయి. జట్టు వ్యూహాల్లో గంభీర్‌తో విభేదాలు వస్తున్నట్లు సీనియర్లు పేర్కొన్నారని రాసుకొచ్చాయి. కాగా, గౌతమ్ గంభీర్‌కు నవంబర్ 22 నుంచి ఆస్ట్రేలియాతో జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని బీసీసీఐ చివరి అవకాశంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. కంగారూల గడ్డపై ఆస్ట్రేలియాను ఓడించకపోతే గంభీర్‌ను కోచ్‌గా టెస్టు ఫార్మాట్ నుంచి తప్పించాలని భావిస్తోంది. గంభీర్ స్థానంలో ఎన్సీఏ డైరెక్టర్ వీవీఎస్ లక్ష్మణ్‌ను నియమించాలని యోచిస్తోంది. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో భారత్ విఫలమైతే కోచ్‌తో పాటు సీనియర్ల ఆటగాళ్లపై వేటు విధించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



సర్వే పట్ల ప్రజల అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి...

సర్వేలో గుర్తించిన కుటుంబ వివరాలను

ఆన్ లైన్ లో పొందుపరచాలి...ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో జరుగుతున్న ఇంటింటి సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని, సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి



– మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 09/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేసేందుకు అధికారులు చొరవతో పని చేయడం జరుగుతుందని మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ వెల్లడించారు. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో కార్యక్రమం ఉంటుందని వివరించారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, సర్వే చేపట్టనున్న నేపథ్యంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో చేపట్టే సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఓ మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అందరూ సహకరించాలన్నారు. ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడనుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్, మేనేజర్ శ్రీధర్, ఏఈఈ సంజయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్త బండి క్రమం తప్పకుండా వస్తుందా ....జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



తడి చెత్త, పొడి చెత్త ఇంటి వద్ద విడివిడిగా అందించాలి..

ప్రణాళిక ప్రకారం పనిచేస్తే మెరుగైన పారిశుధ్య నిర్వహణ..

ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలను బలోపేతం

చేసేలా పటిష్ట చర్యలు..

ాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోతే ప్రభుత్వ స్థలంగా బోర్డులు పెట్టాలి..

ఖమ్మం నగరంలోని సారధినగర్, జూబ్లీ పుర ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)ఇంటికి చెత్త బండి సక్రమంగా వస్తుందా, చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, ఇంటి నుంచి తడి, పొడి చెత్త విడివిడిగా ఇస్తున్నారా అంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జూబ్లీపుర, సారథినగర్ ప్రాంతంలో తిరిగి స్థానికులను అడిగారు.శనివారం ఉదయం ఖమ్మం నగరంలోని జూబ్లీపుర, సారధినగర్ ప్రాంతాలలో చెత్త సేకరణ పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తం చేస్తున్నారా, అవసరమైన జాగ్రత్తలు పాటిస్తున్నారా వంటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి, పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందిస్తామని, పారిశుధ్య కార్మికుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికుల నుంచి, పై స్థాయి వరకు ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తేనే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని అన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలి



– జోనల్ కమిషనర్ వెంకన్న

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 09/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయడం జరుగుతుందని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి ప్రేమావతిపేటలో జెడ్ సీ రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులతో కలిసి పర్యటించి సర్వే నేపథ్యంలో తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో సమగ్ర ఇంటింటి సర్వేను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు అందరూ సహకరించాలని తెలిపారు. అధికారులు సైతం ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. స్టిక్కరింగ్, జాబితా సేకరణను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్, ఎన్యుమరేటర్ సువాసిని, సూపర్‌వైజర్ రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జక్కంపూడి సుశీలమ్మ కి నివాళులర్పించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్






ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9( అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి రమేష్ మాతృమూర్తి సుశీలమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందారు. వారి దశదిన కార్యక్రమం తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్, బిల్లుపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామ్ అప్పారావు, జక్కంపూడి కిషోర్, సీనియర్ నాయకులు దీవెల కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుండేటి వీరారెడ్డి, తూము వీరభద్రరావు, సత్యం, నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రసాద్ మూకర తదితరులు ఉన్నారు.

# నీలాద్రీశ్వర ఆలయంలో మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

పెనుబల్లి :మండలంలోని నీలాద్రి గ్రామంలోని శ్రీ నీలాద్రీశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ , గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం ఉదయం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రిని సత్కరించారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఉన్నారు.

# లింగాల ఘనపూర్/ పాలకుర్తి / స్టేషన్ ఘనాపూర్ లో సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా/ రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 09:

సమగ్ర కుటుంబ సర్వే ఫారం లోని ప్రతి ప్రశ్న కు తప్పనిసారిగా సమాధానం ఉండాలని , పూర్తిగా అవగాహన చేసుకొని ఫారం నింపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులకు సూచించారు.

శనివారం కలెక్టర్ లింగాల ఘనపూర్, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించి సమగ్ర కుటుంబ సర్వే, ఓటరు నమోదు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరు ను సందర్శించి పరిశీలించారు.

ముందుగా లింగాల ఘనపూర్ మండలం లోని నెల్లుట్లలో సమగ్ర కుటుంబ సర్వే తీరును పరిశీలించారు.సర్వే ఫారం నింపడంలో సలహాలు, సూచనలు ఇచ్చారు. అదే మండలంలోని కుందారం గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.

తేమ శాతం వచ్చిన ధాన్యం వెంటనే తరలించాలన్నారు. రిజిస్టర్లలో ధాన్యం తేమ శాతం వివరాలు నమోదు చేయాలన్నారు. ప్యాడి క్లినర్లతో ధాన్యం ను శుభ్రం చేయించాలని, తేమ శాతం రాగానే కొనుగోలు చేసి అదే రోజు ధాన్యం కేంద్రం నుండి తరలించాలన్నారు.

# బిజెపి హిందూ మతోన్మాదాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుంది ..

ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యింది...

సి.పి.ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు

ఖమ్మం /తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

భారతీయ జనతా పార్టీ దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తుందని, అయోధ్యలో జరిగిన ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసిన బిజెపి అభ్యర్థిని ప్రజలు తిరస్కరించాలని సి.పి.ఎం.రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విమర్శించారు.ఖానాపూర%శీ% హవేలీ 8వ మండల మహాసభ సందర్భంగా 2005లో మణుగూరు లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్ధంగా నిర్మించిన స్థూపాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆవిష్కరించారు .అనంతరం స్తూపం వద్ద పార్టీ జెండాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటిసరళ ఆవిష్కరించారు. అక్కడి నుండి ప్రదర్శనతో టేకులపల్లి గ్రామంలో జరిగిన మహాసభ ప్రాంగణానికి మహాసభ ప్రారంభ సూచకక పార్టీ జెండాని సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య ఆవిష్కరించారు అనంతరం అమర పోయిన శివరాం ప్రసాద్ నగర్ లో జరిగింది ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా అమరబోయిన అంజని జట్ల ఆనందరావు కొంగరి నవీన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు అనంతరం కార్యదర్శి నివేదికను పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు య శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య ఎర్ర శ్రీనివాసరావు రాళ్లపల్లి కృష్ణ బండారు రమేష్ పారుపల్లి ఝాన్సీ, నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్, స్థానిక నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నూతన కమిటీని 20 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా దొంగల తిరుపతిరావుని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో త్వరలో జరగబోయే డివిజన్ మహాసభకు 56 మంది ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాన్ని ఆవిష్కరించిన..

సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

పోతినేని సుదర్శన్ రావు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

ఖానాపూర%శీ% హవేలీ 8వ మండల మహాసభ సందర్భంగా 2005లో మణుగూరు లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినే ని సుదర్శన్ రావు ఆవిష్కరించారు. అనంతరం స్తూపం వద్ద పార్టీ జెండాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటిసరళ ఆవిష్కరించారు. అక్కడి నుండి ప్రదర్శనతో టేకులపల్లి గ్రామంలో జరిగిన మహాసభ ప్రాంగణానికి మహాసభ ప్రారంభ సూచకక పార్టీ జెండాని సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య ఆవిష్కరించారు. అనంతరంఅమర పోయిన శివరాం ప్రసాద్ నగర్ లో జరిగింది. ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా అమరబోయిన అంజని జట్ల ఆనందరావు కొంగరి నవీన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర

కార్యదర్శ వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక నల్లధనం మొత్తం బయటికి తీస్తానని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు జండన్ ఖాతా ద్వారా ఎకౌంట్లో వేస్తానన్నాడు రెండోసారి అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికితీయ పోక దేశ సంపదను దోచుకున్న బడా పెట్టుబడిదారులకు కాపాడే ప్రయత్నం చేశాడు మతం పేరుతో కల్లోలాలు సృష్టించి దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేస్తుంది అన్నారు. మూడోసారి జరిగిన ఎన్నికల్లో అయోధ్యలో రామ్ మందిరం అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తిరస్కరించి అక్కడ బిజెపి అభ్యర్థిని ఓడించడం జరిగింది అన్నారు. జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గారెంటీలు అమలు చేస్తానని వాగ్దానం చేసింది కానీ చేసిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది. కార్మికులకు కనీస వేతనం అమలు చేయడ%శీ% లేదు కులగరణ పేరుతో ప్రజల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు . అనంతరం కార్యదర్శి నివేదికను పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు య శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య ఎర్ర శ్రీనివాసరావు రాళ్లపల్లి కృష్ణ బండారు రమేష్ పారుపల్లి ఝాన్సీ, నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్, స్థానిక నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నూతన కమిటీని 20 మందిని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా దొంగల తిరుపతిరావుని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో త్వరలో జరగబోయే డివిజన్ మహాసభకు 56 మంది ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగిందన్నారు.

# తల్లాడలో అధికారికంగా ప్రారంభమైన.. కుల గణన సర్వే సమగ్ర ఇంటింటి సర్వే పరిశీలించిన.. ఆర్డీవో



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

తల్లాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక ఉపాధి కుల గణన సర్వేలో భాగంగా తల్లాడ మండలం మల్లారం లో నేడు అధికారికంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరిగిందని సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ చేస్తున్న విధానాన్ని పరిశీలించి సర్వే వేగవంతం కావడానికి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటుగా సంతృప్తిని వ్యక్తపరిన ఆర్డీవో. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రజలు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొన్నారు.

ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వనిజ, ఎంపీ ఓ కొండపల్లి శ్రీదేవి, ఏపీవో కోటయ్య, ఆర్ఐ భాస్కర్ రావు, పంచాయతీ కార్యదర్శి ఎస్ కె. సిద్ధికి మియా, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 09 / అక్షరం న్యూస్: –

పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నాకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, బండి మోహన్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల 11 నెలల పిఎఫ్ డబ్బులు,6 నెలల ఈఎస్ఐ డబ్బులను మున్సిపల్ అధికారులు వారి అకౌంట్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కొన్ని రోజులుగా మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంతవరకు బి.ఆర్.ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలియజేశారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ కార్మికులకు జీతాలు పెంచి కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు. ప్రజా పాలన అని చెప్పి అధికారం చేపట్టి కాంగ్రెస్ పార్టీ కనీసం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సంయుక్త కార్యదర్శి మహిపాల్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఇన్చార్జ్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ అలీ, బిఆర్ఎస్ నాయకులు శివప్ప, గణేష్, అలీ, వహీద్, కనుకుంట్ల శ్రీకాంత్, వడ్డే నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన శాసనసభ్యులు డిసిఎంఎస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 09 / అక్షరం న్యూస్

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని కలిసిన మోగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ గార్లతో ఇటీవలే మోగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సంజీవ రెడ్డి మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా హరీష్ రావు సంజీవ్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసి మండలంలో పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ కమిటీ చైర్మన్ పెంటా రెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,కోహిర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మాజి సర్పంచ్ లు రాజశేఖర్,పర్వేజ్ ,చిన్న రెడ్డి ,కరణ్ రాజ్ ,

జహీరాబాద్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరూ రాథోడ్ ,ఓంకార్ రెడ్డి ,నయీం రాథోడ్ భీమ్ రావు నాయక్,సంజు పవార్ తదితరులు పాల్గొన్నారు

# లీకేజీ ఏర్పడిన పట్టించుకోని అధికారులు



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం/ నవంబర్ 09 /అక్షరం న్యూస్

త్రాగు నీటి పైపులైనుకు లీకేజీ ఏర్పడి పెద్ద ఎత్తున నీరు వృథా అవుతుండగా పట్టించుకునే వారే కరువయ్యారు. ఝరాసంగం మండల కేంద్రంలోని తుమ్మన్ పల్లి గ్రామ రోడ్డు పక్కన పైపులైనుకు లీకేజీ ఏర్పడి 15 రోజులుగా త్రాగునీరు వృథా అవుతోంది. అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. వాటిలో మురికి నీరు కలిసి కలుషితం అవుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

పైపులైన్లు లీకై త్రాగు నీరు వృథా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా లీకేజీల వద్ద పైపులైన్లకు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా నాణ్యమైన తాగునీరును అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరి పత్తి కూలీలు మృతి

సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / నవంబర్ 09 /అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల నల్లంపల్లి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పత్తి కూలీలు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. పత్తికూలీలతో వెళ్ళుతూ ఆటో రిక్షాను ట్రాక్టర్ డీ కొట్టడంతో ప్రమాదం సంబంధించినదని జహీరాబాద్ భారత్ నగర్ కు చెందిన పత్తికూలీలు లాల్ బి (30)నరసమ్మ (45) మృతి చెందారు. శతకాత్రులను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఇసుక లారీ,బైక్ ఢీ! రైతు మృతి



కరీంనగర్/శంకరపట్నం/ నవంబర్ 9/ అక్షరం న్యూస్..

శంకరపట్నం మండలం ఆముదాలపల్లి సమీపంలో ఇసుక లారీ, టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. కాచాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి సుధాకర్ రెడ్డి,భార్య రాధా తో పొలం పనులకు వెళు ్తుండగా ఎదురుగా అతివేగంగా వచ్చిన ఇసుక లారీ ఢీకొట్టడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన వాహనదారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ప్రైవేట్ వాహనంలో కరీంనగర్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో సుధాకర్ రెడ్డి మృతి చెందాడు. రాధాకు తీవ్ర గాయాలవడంతో కరీంనగర్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. సంఘన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకొని పోలీస్ స్టేషన్ కు లారీని తరలించారు.

# మొదటిరోజు సమగ్ర కుటుంబ సర్వే



కరీంనగర్/శంకరపట్నం/ నవంబర్ 9/అక్షరం న్యూస్...

శంకరపట్నం మండల పరిధిలోని 24 గ్రామాలలో 14,822 కుటుంబాలను హౌస్ లిస్టింగ్ చేసినట్లు ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. 2011 సంవత్సరంలో 94 బ్లాక్ లు ఉండగా 2024 వరకు 34 బ్లాకులు అదనంగా పెరిగినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుటుంబ సర్వేలో మండల పరిధిలో 124 బ్లాకులుగా విభజించారు. మొదటి రోజు 410 ఇళ్లలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. మరో 14 రోజులలో మండల పరిధిలోని ఎన్యుమరేటర్లు, అధికారులతో పూర్తి సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించినందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

# సర్వే పేరుతో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దు



ఎస్సై కొత్తపెల్లి రవి.

కరీంనగర్/శంకరపట్నం/ నవంబర్ 9 /అక్షరం న్యూస్..

శంకరపట్నం మండల కేశవపట్నం ఎస్సై రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సర్వే పేరుతో మొబైల్స్ కి,మెయిల్స్ కి లింకులు పంపి ఖాతాలో డబ్బులు కాళీ చేస్తారని సర్వే పేరుతో ఎలాంటి లింకులు వచ్చినా తెరవద్దని,వచ్చిన ఓటీపీ వివరాలు చెప్పొద్దని ప్రజలకు సూచించారు.రాష్ట్రంలో సరికొత్తగా సైబర్ నేరాలకు కేటుగాళ్లు తెర లేపే అవకాశం ఉందన్నారు.ఈ విషయంపై ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు.సమగ్ర కుటుంబ సర్వేను సైబర్ నేరగాళ్లు తమకు అనుగుణంగా మలుచుకునే అవకాశం ఉండడంతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# మహా పాదయాత్రలో పాల్గొన్న మండల నాయకులు

కరీంనగర్/శంకరపట్నం/నవంబర్ 9/అక్షరం న్యూస్...



జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాల మహా పాదయాత్ర గత నెల 25న భద్రాచలంలో ప్రారంభమైంది.38 రోజులలో 1000 కిలోమీటర్లు,16 జిల్లాలు,35 నియోజకవర్గాలతో డిసెంబర్ 4న హైదరాబాద్ వరకు పాదయాత్ర జరగనుంది.శనివారం శంకరపట్నం మండలం కి మాల మహా పాదయాత్ర చేరుకోవడంతో మాల కుల బాంధవులు రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికి పాదయాత్రలో పాల్గొని గత మన వైభవాన్ని పునర్ నిర్మిద్దాం మాల జాతి,శిఖరాగ్రాన నిలుపుదామంటూ జై భీమ్! జై మాల అని నినాదాలు చేస్తూ పాదయాత్ర చేశారు.కేశవపట్నంలో మధ్యాహ్నం భోజన కార్యక్రమం మండల మాల కుల బాంధవులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేడి అంజయ్య,గరిగే ప్రభాకర్, బోడ సుధాకర్,కత్తెరమల్ల కృష్ణస్వామి,బక్కి ప్రణదీప్,మండల వివిధ గ్రామాల కుల బాంధవులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం రోజున ఆటో కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ..



తల్లాడ మండల యువజన విభాగం నాయకులు గుజ్జర్లపూడి చింటు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఏర్పాటుచేసిన ఆటో యూనియన్ కార్మికులకు ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు ఇచ్చి వారి అవసరాలను తెలుసుకొని వారికి మంచి చేయాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రతి ఒక్కరికి నిత్యవసర సరుకులు పంపిణీ తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామంలో గుజ్జర్లపూడి చింటు దుగ్గిదేవర నర్సింహారావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆటో కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని ఆదేశాలతో తల్లాడ మండల పరిధిలోని మంగాపురం గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను చింటూ తెలిపారు.

# సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి..



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి.. ఉపముఖ్యమంత్రి

కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలి.. ఉపముఖ్యమంత్రి

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయం నుండి సమీక్షించిన ఉపముఖ్యమంత్రి..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని శనివారం నుంచి

ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమగ్ర కుటుంబ సర్వే నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల,

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఉపముఖ్యమంత్రి, సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లను, అధికారులను, ఎన్యూమరేటర్లను అభినందించారు. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ ప్రక్రియకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియపై యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు.

ఇంటింటి సమగ్ర సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని ఆయన అన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, వెంటనే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు.

దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ బాధ్యులు సూపర్ చెక్ చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ఏ. శ్రీనివాస్, జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఖమ్మం డివిజనల్ పంచాయితీ అధికారి రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో బీఆర్ ఎస్ బలోపేతానికి శ్రమించాలి

– బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల




రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 09/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారత రాష్ట్ర సమితిని బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల అన్నారు. శనివారం మున్సిపాలిటీ నాయకుల సమావేశాన్ని పుప్పాలగూడ మాజీ సర్పంచ్ సునీతా రాజ్ కుమార్ ఇంట్లో పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ ఎస్ పార్టీ బలంగా ఉందని, పార్టీని మరింత బలోపేతం చేసేందకు ప్రతి కార్యకర్త శ్రమించాలని పిలుపునిచ్చారు. స్థానికంగా పలు ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి అందరూ కలిసి రావాలని తెలిపారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిమలు ఏర్పాటు చేయడానికి తీర్మానించారు. భారతదేశ రాజ్యాంగం నిర్మించిన నవంబర్ 26 న 75 వ సంవత్సరం పురస్కరించుకొని, స్మరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పుప్పాలగూడ గవర్నమెంట్ స్కూల్ పక్కన అంబేద్కర్ భవన్ శంకుస్థాపన, తానాషా హుడా కాలనీ అంబేద్కర్ పార్క్ వద్ద విగ్రహ ప్రతిష్ట కోసం పార్టీ కార్యకర్తల అభిప్రాయాన్ని లిఖిత పూర్వకంగా మున్సిపల్ కమిషనర్ ను అనుమతి కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవీన్ కుమార్, మణికొండ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కుంభగళ్ల ధనరాజ్, మహిళ విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, తెలంగాణ రాష్ట్ర నాయకురాలు బత్తిని కీర్తిలతా గౌడ్,

పార్టీ సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, ప్రకాశ్, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, యాలాల కిరణ్, షేక్ ఆరిఫ్, బాబురావు, సుమన్, రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మి,, సుమ, టైగర్ రేఖ, మంజు, ప్రవీణ్, శ్రీబాబు, గణేష్, సంతోష్, రమేష్, జై, అశోక్, బబ్లూ, శ్రీనివాస్, మహేందర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.


# సంక్రాంతి లోపు గ్రామాల్లో కొత్త పాలకుల
## మంత్రి పొంగులేటి ప్రకటనతో ప్రజల్లోకి ఆశావహులు
### – రిజర్వేషన్లపై ఉత్కంఠ
### – బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు పార్టీల వ్యూహాలు

**ఓదెల/పెద్దపల్లి నవంబర్ 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని దాదాపు 22 గ్రామాలలో స్థానికసంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల అయినా పోటీలో ఉండేలా ఆశావాహులు సన్నద్ధమవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కసరత్తులో భాగంగా వార్డులు, పంచాయతీల వారీగా ఓటరుజాబితా ఇప్పటికే విడుదల కావడంతో ఒక్కసారిగా పల్లెల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కింది. ఓటరు జాబితా పట్టుకుని ఆశావాహ నేతలు సామాజికవర్గాల వారీగా లెక్కలు. వేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు అయిన తరువాత అందుకు అనుగుణంగా ఆయాపంచాయతీలు, వార్డులనుంచి అభ్యర్థులను బరిలో దింపేందుకు ప్రధానరాజకీయ పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. అదే విధంగా ఏ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినా సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారయంత్రాంగం సైతం సిద్ధ మవుతున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. రిజర్వేషన్లపై ఉత్కంఠ.. పంచాయతీ ఎన్నికలతోపాటు స్థానిక సంస్థలు, ఎన్నికలను ప్రభుత్వం సంక్రాంతి పండుగ లోపు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. దీంతో పాటు ప్రభుత్వం కులగణన సర్వే చేపడుతోంది. ఈ సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లు నిర్ణయించనుంది. ఈ ప్రక్రియ పూర్తికాగానే పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్లు చేపట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. దీంతో పంచాయతీ రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రజల్లోకి ఆశావాహులు.. త్వరలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం ఆశావహులు ప్రజల్లోనే ఉంటూ గ్రామాల్లో చిన్నాచితక శుభ, అశుభ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామాలలో కొన్ని అశుభ కార్యాలు కూడా చేస్తూ దానికి బాసటగా నిలిచినట్టు సమస్యలను సృష్టించి మళ్లీ వాళ్లే నెరవేర్చే సమస్యను వెంటనే పరిష్కరించే ది. మేమే అనే విధంగా ప్రజలకు దగ్గరవుతూ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా తాము పోటీల్లో ఉంటామనే సంకేతాలు ఇస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజల్లో పేరున్న తాజామాజీలు మళ్లీ ప్రజల మధ్యే ఉంటుండగా మరికొన్ని చోట్ల అధికారపార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేని తాము ఉంటేనే పనులు అవుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కోగ్రామంలో నలుగురైదుగురు ప్రయత్నాలు చేస్తు న్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్ని కల్లో అదే పార్టీకి చెందిన సర్పంచ్‌లే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడంతో ఈ సారి తమను ఆదరిస్తారని కాంగ్రెస శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి.




# రూ.17000 కె ఆపరేషన్ పోస్టర్
## ఆవిష్కరించిన ఎమ్మెల్యే : కూనంనేని




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.09/ అక్షరం న్యూస్**

డాక్టర్ బిందుపల్లవి మల్టీ స్పెషాలిటి అస్పత్రిలో విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాన్పు ఆపరేషన్ రూ.17000 కు చేస్తున్న పోస్టర్ ను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు చేతులమీదుగా శుక్రవారం ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా ,కాంగ్రెస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీ మాజీ సెక్రటరీ బానోత్ కిషన్ నాయక్ ,డాక్టర్ బిందు పల్లవి, డాక్టర్ రామ్ చరణ్ నాయక్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుల సర్వేకు అందరు సహకరించాలి
## పార్టీలు రాజకీయ కోణంలో చూడొద్దు
### – కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -09(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండలం లో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల) .సమగ్ర కుటుం బ సర్వేకు అందరూ సహకరిం చాలని. రాజకీయకోణంలో చూడద్దు అని,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి గ్రామస్థులకు సూచించారు శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇంటింటా జరిగే సమగ్ర సర్వే కార్యక్రమంలో అధికారులతో పాటు కాంగ్రెస్ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. సర్వే విధానాన్ని తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నటువంటి కులగణన సర్వే, కుటుంబ సమగ్ర సర్వే అందరూ పాల్గొనాలని ఎలాంటి అయోమయం కు గురి కావద్దని సూచించారు. ఇది కేవలం మన సామాజిక స్థితి తెలుసుకోవడం కోసం ఈ సర్వే అత్యంత కీలకమని.. భవిష్యత్ లో కల్పించబోయే పథకాలకు దీనిని ప్రమాణికంగా తీసుకుంటారన్నారు. ఈ సర్వేతో ఎవరికీ అన్యాయం జరగదని, ఇబ్బందులు కలగవని, ఈ సర్వే భవిష్యత్తులో అందరికీ న్యాయం జరిగే విధంగా దోహదపడుతుందన్నారు. ఈ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచి కాబోతుందన్నారుప్రజలు ఈ విషయం గమనించి ఎన్యూమరేటర్లకు అన్నిరకాల సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముస్తాబాద్ మండల ప్రత్యేక అధికారిని లత మండల ఎంపీడీవో బీరయ్య మండల ఎమ్మార్వో సురేష్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్ బద్దిపడిగే కళ్యాణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రైతు ధర్నా సక్సెస్...
## డోకాబాజీ కాంగ్రేస్ కు బుద్ధి చెప్పాలి -మాజీ మంత్రి హరీష్ రావు

**మెదక్ బ్యూరో /కొల్చారం /నర్సాపూర్ / నవంబర్ 09(అక్షరం న్యూస్):**

అధికార ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు కొల్చారం పట్టణంలో రైతు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారు నర్సాపూర్ శాసనసభ్యురాలు శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, ఎమ్మెల్సీ,సుభాష్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్న నర్సాపూర్ పురపాలక సంఘం చైర్మన్ శ్రీ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, కౌన్సిలర్ పంబాల రామచంద్ర గారు బాల్ రెడ్డి హాజరవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ ,అధ్యక్షులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు ,ఎంపీపీలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పెద్దమ్మ గుడిలో చోరీ

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -09(అక్షరం న్యూస్ )**

,పెద్దమ్మ తల్లి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చొరబడి హుండీలో డబ్బుల తో పాటు అమ్మ వారి పుస్తె ఎత్తుకెళ్లిన . ఘటన ముస్తాబాద్ పోలీసస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ముస్తాబాద్ మండలకేంద్రం లోని పెద్ద చెరువు వద్ద ఉన్న పెద్దమ్మ గుడి ఆలయంలో దొంగలు పడి అమ్మవారి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. శనివారం ఉదయం పూజారి గుడిలోకి వెళ్లి చూడగా దర్వాజాలకు ఉన్న తాళం పగలగొట్టబడి ఉండడంతో పూజారి గుడి ఆలయ సభ్యులకు సమాచారం ఇచ్చాడని గుడి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గుడిలోకి వెళ్లి సభ్యులు పరిశీలించగా గర్భగుడిలోని అమ్మవారి పై ఉన్న బంగారంతో చేసిన పుస్తె , ,ఒక గ్రాము , బంగారు ఆభరణాలు. హుండీ లో డబ్బులు సుమారు రూ.50000వేల విలువ గలవి దొంగలు ఎత్తుకెళ్లినట్టు తెలిపారుస్థానిక పోలీసులకు సమాచారం అందించారు ఎస్ ఐ గణేష్ .ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు క్లూస్ టీం చేరుకొని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టా రు





# ధాన్యం కొనుగోలు కేంద్రాలను
## పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వేణు





**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 09(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో ఐకెపి సింగల్ విండో ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణుఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పరిరక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను సూచించారు సన్నరకం దాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు రైస్ మిల్లర్ల వద్ద ఎటువంటి కటింగ్ లేకుండా చూడాలని అన్నారు అమాలి సమస్యలు లేకుండా జాగ్రత్తగా వహించాలని కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని అదేవిధంగా కాంటా అయిన వెంటనే రైతులకు ట్రక్ సీట్ ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు అదేవిధంగా ప్రతి రైతు వడ్లను 17% తేమ ఉంటనే వద్దు కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన కఠిన చర్యలు ఉంటాయని అన్నారు అదేవిధంగా త్వరగా దిన ధాన్యం తుకాలు వేసి పంపించాలని నిర్వాహకులకు సూచించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తాసిల్దార్ బి యాకన్న మరియు మండల వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ ఐకెపి సభ్యులు పాల్గొన్నారు.

# సంబురంగా యాదవుల సదర్ సమ్మేళనం( సయ్యాట )

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -09 (అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో శ్రీ కృష్ణ యాదవ సేన, సంఘము ఆధ్వర్యంలో సదర్ సయ్యాట కార్యక్రమం సంబురంగా కోనసాగింది. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి తీసుకువచ్చి న యువరాజు దున్నపోతును అలంకరించి పూజలు చేసిన అనంతరం పురవీధుల గుండా వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు తీసుకువచ్చారు. ప్యాడ్ బ్యాండ్, డిజే, డోలు కళాకారుల ప్రదర్శనా ఆకట్టుకున్నాయి.. అనంతరం సదర్ ఉత్సవానికి సహకరించిన దాతల ను శాలువా తో సత్కారించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతీ సంప్రదాయాలను తెలీపెందుకు సదర్‌సైయట ని తెలిపారు. మారుమూల గ్రామాల్లో సదర్ ఉత్సవాలను నిర్వహించడం వల్ల యువతలో ఐకమత్యం పెంపొందుతుందని తెలిపారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ దీపావళి పండుగ తర్వాత సదర్ ఉత్సవం ను గతంలో జంట నగరాల్లో ఘనంగా జరుపుకునే వారని, నేడు గ్రామాల్లో జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.యాదవుల్లో ఐక్యతకు, ఆత్మగౌరవానికి ప్రతీకగా సదర్‌ఉత్సవాలు జరుపుకుంటారని తెలిపారు ఈ కార్యక్రమం లో యాదవ సంఘం సభ్యులు వివిధ గ్రామల యాదవులు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు





# గొడుగు కొండలుకుటుంబాన్ని పరామర్శించిన స్కైలాబ్ నాయక్



**నల్గొండ/ అడవిదేవులపల్లి/ నవంబర్ 9 /అక్షరం టౌన్ న్యూస్:**

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన గొడుగు కొండలు అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్ కొండలు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి నారు తదనంతరం కొండలు కుటుంబ సభ్యుల ను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరరావు. బండి నరసింహారావు పెద్దింటి వెంకటేశ్వర్లు గొడుగు హనుమయ్య. శేఖర్. గొడుగు నరసింహారావు బిళ్ళ కంటి నరసయ్య. బిల్లకంటి శివ మరియు కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**సర్వే షెడ్యూల్ పై ముందస్తు ప్రచారం చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం**




**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -09 అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.

శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభోత్సవం సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిఉపముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే నిర్వహణకు హౌస్ లిస్టింగ్ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కలెక్టర్లు విజయవంతంగా పూర్తి చేసినందుకు అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. హౌస్ లిస్టింగ్ కార్యక్రమంలో వచ్చిన ఇండ్ల సంఖ్య ఆధారంగా ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్, 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ లను నియమించుకొని సర్వే చేపడుతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. 15 రోజుల పాటు నిరాటంకంగా సర్వే చేయాలని, ఒక కుటుంబాన్ని కూడా వదలకుండా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే షెడ్యూల్ సంబంధించి ముందస్తుగా గ్రామాలలో వార్డులలో సమాచారం అందించాలని, ఏ సమయంలో సర్వే బృందాలు ఇండ్లకు వస్తాయో విస్తృతంగా ప్రచారం చేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యులు ఇంటి వద్ద అందుబాటులో ఉండే విధంగా ముందస్తు సమాచారం అందించాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు వివరాలు రేషన్ కార్డ్ పట్టా పాస్ పుస్తకాల వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని డిప్యూటీ సీఎం ప్రజలను కోరారు. రాష్ట్రంలోని వివిధ వర్గాల ఆర్థిక సామాజిక స్థితిగతులను తెలుసుకొని వారిని వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు సరైన పథకాల రూపకల్పన కోసం సమాచార సేకరణకు మాత్రమే ఈ సర్వే నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. సర్వే నిర్వహణ సమయంలో ప్రజలు ఎక్కడైనా ఎందుకు సమాచారం సేకరిస్తున్నారని అడిగితే అధికారులు వివరించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలకు కోత విధించడం ఉండదని తెలియజేయాలని, ప్రజల అపోహలను దూరం చేసి సంపూర్ణ వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.హౌస్ లిస్టింగ్ పూర్తయినందున నేటి నుంచి ఇంటింటికి తిరుగుతూ సర్వే ప్రక్రియ ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ చేసిన సర్వేలో కనీసం 10 శాతం మేర ఇండ్లను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సర్వే వివరాలను ప్రతిరోజు ఎన్యుమరేటర్ల మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద అప్పగించాలని తెలిపారు.సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని , ఎప్పటికప్పుడు ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య ,సురేష్ , జిల్లా పరిషత్ సీఈఓ, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాశ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో గోపాష్టమి గోపూజ

**గోమాతరక్ష సర్వజగద్రక్ష గోవును కాపాడుకుంటేనే భారతదేశం సుభిక్షంగా ఉంటుంది**

**విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం.**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్**



శ్రీకృష్ణ పరమాత్మ తన 5సం.రాల వయసులో మరియు బలరాముడు గోవులను పాలించే గోపాలులుగా మొదటిసారిగా సకల దేవతల నిలయం అయిన గోవులను పాలించడానికి బయలుదేరిన పరమ పవిత్రమైన రోజు ఆ రోజున బృందావనమంతా గోవులని అందంగా అలంకరించి సకల దేవతల నిలయమైన గోమాతకి ప్రత్యేక పూజలను చేసి నైవేద్యంతో సమాజం అంత ఆరాధించినట్టు మన యొక్క పురాణం ఈ సమాజానికి చెబుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం గారు అన్నారు సాక్షాత్తు ఆ ముక్కంటి పరమేశ్వరునితో అనుబంధం కలిగిన పర్వదినం గోపాష్టమి అని అలాంటి గోమాతను పూజించుకోవడం మనందరి ఆధ్యాత్మిక వాతావరణానికి ప్రతీకని ఇలాంటి సంస్కృతి కలిగిన హిందూ సమాజం ధన్యులం అని అన్నారు అలాగే 1980గోపాష్టమి రోజున శ్రీకరపత్రి మహారాజ్ స్వామీజీ గోవులని గోసంతతిని కాపాడాలని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఈ సమాజానికి గోవు దైవ స్వరూపమని భావించి గోసంతతిని కాపాడాలని రెండుసార్లు ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేయడం జరిగిందని గోవులను వధించవద్దని గోదారిత వ్యవసాయాన్ని నిర్వహించాలని ప్రతి రైతు కుటుంబం గోవు ద్వారా తన యొక్క ఆర్థిక స్వలాభాన్ని పొందవచ్చని అలాంటి తల్లి లాంటి గోవుని మనమందరం కాపాడుకోవాలని ఈ సమాజానికి సూచించడం కోసం నిరాహార దీక్ష చేయడం జరిగిందని అన్నారు శ్రీ కరపత్రి మహారాజ్ స్వామీజీ కూడా మరణించినది గోపాష్టమి రోజున అని ఆయన బలిదానాన్ని స్ఫూర్తిగా తీసుకొని గోపాష్టం కార్యక్రమాన్ని గోవు పూజతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు గోపాష్టమి సందర్భంగా ప్రతి హిందువు గోమాతకి పూజలు చేయాలని గోసంతతిని కాపాడాలని గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ప్రభుత్వాలను కోరాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని గోవును జాతీయ జంతువుగా ప్రకటించేంతవరకు విశ్వహిందూ పరిషత్ పని చేస్తూనే ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకండ అధ్యక్షులు బత్తుల విజయ్ ఆసరి రమేష్ మురళీమోహన్ వెంకటేశ్వర్లు మాతృ శక్తి జిల్లా సంయోజక తార బాయ్ ఠాకూర్ గారు బొమ్మకంటి రవి తదితరులు పాల్గొన్నారు

## రైతు కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తాం -సన్నడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్**

**యాసంగికి అనురాధ కార్తెలో నార్లు పోయాలి - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**

**పెద్దపల్లి ప్రతినిధి నవంబరు 9 అక్షరం న్యూస్**



రైతుల కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట, అందుగులపల్లి, బ్రాహ్మణపల్లి, రాగినేడు, కనగర్తి, కాపులపల్లి, కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం, బొంపెల్లి, మేరపల్లి, తుర్కల మద్దికుంట గ్రామాల్లో అలాగే పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి లో శనివారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారుఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ధాన్యంలో ఎలాంటి కటింగ్ లేకుండా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తామని రైతులు భరోసాగా ఉండాలని తెలిపారు. దళారుల చేతిలో మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వాటిని రైతుకు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, ప్రతి గింజ సన్న వడ్లకు బోనస్ రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని హామీ ఇచ్చారు. నిబంధనలు మేరకు ధాన్యంలో తేమ శాతం ఉండేలా రైతులు ధాన్యాన్ని ఆరబోయాలని సూచించారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యం ఉంటే వేరువేరుగా ఉంచాలని మిలర్లతో మాట్లాడి సపరేటుగా మద్దతు ధరకు కొనుగోలు చేయించే భాధ్యత నాదేనని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రానున్న యాసంగి సాగుకు అనురాధ కార్తెలో నార్లు పోయాలని, తద్వారా అనుకూల వాతావరణంలో పంట చేతికి వస్తుందని అన్నారు. యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. 1010, 64, 118 రకాల యాసంగికి అనుకూలమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా పాలనలో రైతులకు మేలు చేయడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ ఛైర్మన్ ఈర్ల స్వరూప, సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, సందవేణ రాజేందర్, సత్యనారాయణ రెడ్డి, అరే సంతోష్, ఏదల్లి శంకర్, కూర మల్లారెడ్డి, ప్రమేష్, విజయ్, రాజయ్య, నెటల్ల కుమార్, వెంకటేష్, శ్రీనివాస్,ఐకెపి ఏపిఎం సంపత్, సింగల్ విండో సిఈఓ తిరుపతి, మాజీ సర్పంచులు, ఎంపీటీసిలు, కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపురంలో సమగ్ర, కులగణన సర్వేలో పాల్గొన్న : కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ నవంబర్.09/ అక్షరం న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుండి అధికారులు జరుపుతున్న సమగ్ర కులగణన సర్వేలో పాల్వంచలో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జరిగిన సమగ్ర సర్వేలో కొత్వాల పాల్గొని, ప్రసంగిస్తూ బలహీనవర్గాలకు అన్ని విధాలా తోడ్పాటు లభించే విధంగా సమగ్ర సర్వే ఏర్పడిందన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, సమగ్ర కుల సర్వేతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీ సెక్రటరీ సాయిరాం, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, ధర్మసోత్ చిన్న రాములు, కామచారి, బాదర్ల జోషి తదితరులు పాల్గొన్నారు.ఎ +ఝఖశ్రీ

## బ్రిడ్జి క్రీడతో మేధస్సుకు పదును..

**ఎమ్మెల్యే విజయరమణారావు**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 09 అక్షరం న్యూస్**

బ్రిడ్జి క్రీడ మేధస్సుకు పదును పెడుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు శనివారం పెద్దపల్లి జిల్లా కెద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 32వ వార్షిక ఓపెన్ బ్రిడ్జి ఛాంపియన్ షిప్‌ను ఎమ్మెల్యే విజయరమణారావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రిడ్జి క్రీడ ద్వారా మేధోశక్తి పెరుగుతుందని మానసికంగా ధృడంగా మారుతారన్నారు అనంతరం పోటీలు కొనసాగాయి ఈకార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్ రాజయ్య సిటి కేబుల్ ఎండీ కొట్టే సదానందం పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప రిక్రియేషన్ క్లబ్ సభ్యులు బ్రిడ్జి క్రీఆకారులు పాల్గొన్నారు

## ఇంటింటి సర్వలో భాగంగా కటికనపల్లి డిపిఓ పర్యటన




**పెద్దపల్లి ప్రతినిధి నవంబరు 9 అక్షరంబీ**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి (మండల ప్రత్యేక అధికారి వీర బుచ్చయ్య శనివారం ధర్మారం మండలంలోని మేడారం, కటికెనపల్లి మరియు ధర్మారం గ్రామ పంచాయతీ ల యందు సందర్శించి సర్వే నిర్వహణను పర్యవేక్షించినారు. ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇనాల ప్రవీణ్ కుమార్, మండల తహశీల్దార్ శ్రీ అరీఫుద్దీన్, మండల పంచాయతీ అధికారి కె. రమేష్, సంబంధిత గ్రామాల సూపర్వైజర్లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన చిన్ననాటి మిత్రులు




**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 9 అక్షరం న్యూస్:**

ఇటీవల నూతనంగా కాల్వ శ్రీరాంపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన రామిడి తిరుపతి రెడ్డిని చిన్ననాటి మిత్రులు శనివారం మండలంలోని మిర్జంపేట్ గ్రామమైన అతని స్వగృహంలో చిన్ననాటి మిత్రులు శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా మిత్రులు మాట్లాడుతు గ్రామ సర్పంచ్ గా ప్రజా సేవచేసి పదోన్నతు పోంది మార్కెట్ చైర్మన్ గా రైతుల పక్షాన సేవచేసే అవకాశం రావటం సంతోషకరమైన విషయమని మిత్రులు అభినది%శీ%చారు అలాగే భవిష్యత్ లో మరింత సేవలు అందించటానికి ముందుకు పోవాలని మిత్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్, వావిలాల ఖాదీ ప్రతిస్టాన్, సూపరెండేంట్ నాగమల శ్రీనివాస్, బోయిని నరసయ్య, పాల్గొన్నారు.

## పొత్తుల పేరుతో చేస్తున్న తప్పుడు పద్ధతుల వల్ల కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు

**భద్రాది జిల్లాలో నెలకొన్న సమస్యలను మంత్రి భట్టికి వివరించిన టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, జెబీ శౌరి**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.09/ అక్షరం న్యూస్**

కొత్తగూడెం నియోజకవర్గంలో జరుగుతున్న అనేక రకాల సమస్యలపై టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు, జేబీ శౌరి ఖమ్మం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను కలిసి మెమొరండం సమర్పించడం జరిగింది. ప్రధానంగా ప్రభుత్వపరంగా జరుగుతున్న అభివృద్ధి పనులు అన్ని ప్రభుత్వ, వైద్య, విద్య, రంగాలతో పాటుగా సింగరేణిలో అభివృద్ధి పరంగా జరుగుతున్నటువంటి మార్పులకు కొంతమంది అధికారుల అలసత్యం గురించి, మరి ముఖ్యంగా కొన్ని రాజకీయ పార్టీలు పొత్తుల పేరుతో చేస్తున్న తప్పుడు పద్ధతుల వలన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలును అనేక రకాలుగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, అంతేకాకుండా కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం గురించి రానున్న స్థానిక సంస్థలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయడం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం,(కొత్తగూడెం అర్బన్ డెవలప్మెంట్) కుడా కోసం తీసుకొస్తున్న విధి విధానాలపై తెలంగాణ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు క్షుణ్ణంగా వివరించిన కొత్తగూడెం టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి.

# ప్రజలకు మంచినీరు అందించడంలో ఎమ్మెల్యే విఫలం

### బురదమయంగా కిన్నెరసాని మంచినీరు
### పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు
### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.09/ అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో స్థానిక శాసనసభ్యులు పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పట్టణంలోని గుడివాడ రామ్ లక్ష్మణుల బస్తీ 29వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గత కొన్ని నెలలుగా కిన్నెరసాని మంచినీరు బురదమయంగా వస్తున్న పాలకులకు పట్టింపు లేదని అధికారులకు సమస్య పరిష్కరించాలనే ఆలోచన చేయకపోవడం చాలా దౌర్భాగ్యం అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, మంచి నీటి పరిష్కరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు కానీ ప్రజలు త్రాగటానికి వీలులేని విధంగా నెలల తరబడి బురద నీరు సరఫరా అవుతున్న కూడా సమస్యను పరిష్కరించాలనే చిత్తశుద్ధి లేకపోవడం చాలా దౌర్భాగ్యకరమన్నారు. పట్టణంలో సరఫరా అవుతున్న కిన్నెరసాని నీటిని పాలకులు కానీ, అధికారులు కానీ తాగుతారా అని ప్రశ్నించారు...? , జిల్లా అధికారులు తక్షణమే స్పందించి స్వచ్ఛమైన మంచి నీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, తాటిపాముల హరికృష్ణ, నౌతాన్, తేజ తదితరులు పాల్గొన్నారు.


# ఎక్సలెంట్ బాషా హైస్కూల్ నందు ప్రారంభమైన క్రీడా పోటీలు....

### – క్రీడలను ప్రారంభించిన ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్



**భద్రాద్రి కొత్తగూడెం , పినపాక, నవంబర్09(అక్షరంన్యూస్ ):**
ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ బాషా హైస్కూల్ నందు శనివారం , నవంబర్ -14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎక్సలెంట్ విద్యా సంస్థల ఛైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా ఇ. బయ్యారం ఎక్సలెంట్ బా షా హైస్కూల్ నందు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని అన్నారు. క్రీడల వలన మానసిక-శారీరక ఉల్లాసం కలుగుతుందని వారు అన్నారు. విద్యార్థిని-విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని ,పోటీతత్వాన్ని మరియు ఐక మత్యాన్ని పెంపొందించడం ఈ క్రీడల యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. కావున విద్యార్థిని-విద్యార్థులు నాలుగు రోజులపాటు జరగనున్న ఈ క్రీడా పోటీలలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క క్రీడా పోటీలను విజయవంతం చేయాలని వారు ఆకాంక్షించారు. శనివారం సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో జరిగిన కబడ్డీ,డ్రాయింగ్,లెమన్ %Ꮎ% స్పూన్ , పరుగు పందెం మొదలైన క్రీడలలో విజయం సాదించిన విద్యార్థిని-విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్, నర్సా రెడ్డి, నరేంద్ర మరియు ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయిని-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌసల్య. నేత్రాలు ఇద్దరు అంధులకు వెలుగులు



**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 09(అక్షరం న్యూస్)**
తల్లి కౌసల్య చనిపోయిన దుఃఖంలో కూడా నేత్రదానం చేసి ఇద్దరి అందులకు స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం. ఓదెల గ్రామానికి చెందిన కొనిశెట్టి రమేష్ తల్లి కౌసల్య అనారోగ్యంతో మృతి చెందగా. నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు సూపును ప్రసాదిస్తామని ఆలోచనతో సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులకు సమాచారం అందించడంతో జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మచారి ఆధ్వర్యంలో టెక్నీషియన్ నరేందర్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాదులోని ఐ ఇన్స్టిట్యూట్ కు తరలించారు ఈ సందర్భంగా ఇద్దరి అందులకు సూపును ప్రసాదించేందుకు సహకరించిన నేత్రదాత కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆకుల మహేందర్ మాజీ సర్పంచ్ ఓదెల పాల్గొన్నారు.

# పేద దళితుల పక్షాన పోరాడితే దాడి చేస్తారా..

### – మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్.



**హుస్నాబాద్ /సిద్దిపేట నవంబర్ 09(అక్షరం న్యూస్ )**
పేద దళితుల పక్షాన పోరాడితే దాడి చేస్తారనిమాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. రెండో విడత దళిత బంధు కోసం పోరాటం చేస్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై, రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్ని, దౌర్జన్యంగా అరెస్టు చేయించడం తగదని, దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడిని ఖండిస్తున్నట్లు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని శనివారం సాయంత్రం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద దళితుల పక్షాన పోరాడితే దాడి చేస్తారా అని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయాలని దళితులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని, దళితులపై దౌర్జన్యంగా దాడి చేసి అరెస్ట్ చేసిన కాంగ్రెస్ సర్కార్ తీరు సరైంది కాదన్నారు. దళిత బంధు ఇవ్వాలని ప్రజాస్వామ్య పద్ధతిలో అడగడం కూడా నేరమేనా, ఒక ఎమ్మెల్యేతో ఈ విధంగా ప్రవర్తించడం గ్రహనీయమన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలని, హుస్నాబాద్ నియోజకవర్గంలోని దళితులందరికీ రెండవ విడత దళిత బంధు డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న 10 లక్షల కంటే ఎక్కువ మోతాదులో 15లక్షలు, 12లక్షలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోసపూరిత వాగ్దానాలకు తెరలేపి ప్రజలను వంచించడానికి ఉత్తుత్తి బాండ్లను రాసిచ్చి, చివరకు దేవుడిని వదలకుండా కాంగ్రెస్ నాయకులు ఆలయాల్లో చేసిన ప్రమాణాలు బూటకమేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా అని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగాని రేవంత్ రెడ్డి సర్కార్.. అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతి మానుకోవాలన్నారు. ఇలాంటి తాటాకు చెప్పులకు బిఆర్ఎస్ పార్టీ భయపడబోదన్నారు. అరెస్టు చేసిన బిఆర్ఎస్ కార్యకర్తలందరినీ బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సామరస్యం, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతు

### జమాఅతె ఇస్లామీ హింద్ జాతీయ మహాసభ ఏర్పాట్లపై మంత్రి డి.శ్రీధర్ బాబు సమీక్షా
### దేశ నలుమూలల నుంచి వచ్చే జమాఅత్ ప్రతినిధుల కోసం ఆర్టీసీ రవాణా సౌకర్యం

**హైదరాబాద్ సిటీ /నవంబర్.09/ అక్షరం న్యూస్**



సామాజిక సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వ మద్దతు ఉంటుందని రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జమతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి మహాసభల (ఇజ్తెమా) ఏర్పాట్లపై జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర స్థాయి ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని వాధియే హుదా లో జరిగే జమాతే ఇస్లామీ హింద్ జాతీయ మహాసభలు సజావుగా సాగేందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తుందని మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. ఇజ్తెమా ఏర్పాట్లలో భద్రత, ఫైర్ సేఫ్టీ, మునిసిపల్ శాఖలకు ఆయా బాధ్యతలు అప్పజెప్పారు. తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నిరంతరాయ విద్యుత్తును అందించడానికి బాధ్యత వహిస్తుందని, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా మరియు మురుగునీటి బోర్డు నిరంతరం నీరు మరియు పారిశుద్ధ్య సేవలను అందజేస్తుందని వివరించారు. దేశ నలుమూలల నుంచి వచ్చే జమాఅత్ ప్రతినిధుల కోసం తెలంగాణ ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తుందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సామాజిక సామరస్యాన్ని, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు తప్పక ఉంటుందని మంత్రి ఉద్ఘాటించారు. హాజరైన వారందరికీ సురక్షితమైన మరియు సమ్మిళిత వాతావరణాన్ని ప్రోత్సహిస్తూ, వివిధ శాఖల సమన్వయ కృషి సదస్సు విజయవంతానికి దోహదపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటువంటి సమావేశాలు మతపరమైన మరియు సామాజిక సమ్మిళిత కేంద్రంగా రాష్ట్ర ఖ్యాతిని కొనసాగించడంలో రాష్ట్ర అంకితభావాన్ని ప్రతిబింబిస్తాయని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. పెద్ద ఎత్తున మతపరమైన మరియు సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో హైదరాబాద్ ఖ్యాతి గాంచిందని అన్నారు. 1948 నుండి భారతదేశంలో చురుకుగా ఉన్న మరియు సామాజిక, విద్యా మరియు సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించిన జమాఅత్ సంస్థ మునుపటి విజయవంతమైన సమావేశాల వారసత్వాన్ని కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు.

# గిరిజనుల అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలి

### ఆదివాసీల ఆస్తిత్వాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాలదే.
### అమాయక ఆదివాసీలపై నిర్బంధాలకు స్వస్తి చెప్పండి టిజిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : రమావత్ అంజయ్య నాయక్

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ నవంబర్.09/ అక్షరం న్యూస్ :**




ఆదునికతకు దూరంగా కొండకోనల్లో నివసించే ఆదివాసీల అభివృద్ధిని కేంద్ర, రాష్ట్ర పాలకులు దృష్టి సారించాలని, ఆదివాసీలను కేవలం ఓటుబ్యాంకుగానే పాలకులు పరిగణిస్తున్నారని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్యనాయక్ అన్నారు. తెలంగాణ గిరిజన సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాల్సిన భాద్యత కేంద్ర, రాష్ట్ర పాలకులదేనన్నారు. అడవులనే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులను ఆ అడవుల నుంచి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని, హరితహారం పేరుతో దాడులు, నిర్భందాలకు పాల్పడుతూ గిరిజనుల అస్తిత్వాన్ని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లిస్తుండటంతో గిరిజన గ్రామాలు కనీస మౌళిక వసతులకు నోచుకోవడం లేదన్నారు. కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గిరిజనుల సంక్షేమంకోసం రూపొందించిన చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికీ ఆదివాసీలు అభివృద్ధి సాధించలేకపోతున్నారన్నారు. కొమరంభీం, బిర్సాముండ, సేవాల్, మల్లుదొర, సమ్మక్క, సారక్క లాంటి ఎందరో ఆదివాసీ నాయకులు రాజ్యాంగం కల్పించిన చట్టాల అమలు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి స్పూర్తితో హక్కుల సాధన, పెట్టుబడి దారుల ఆదిపత్యం నుండి బైటపడేందుకు ఆదివాసీ గిరిజనులు సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి నాయక్, నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, సోంది కుటుంబరావు, బానోతు వెంకట్, గూగుల్లోతు రామచంద్రనాయక్, వెంకట్ నర్సమ్మ, భూక్య దసురు, గూగుల్లోతు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమమా..? సక్రమమా..?

### అక్షరం ఎఫెక్ట్...ఇసుక నిల్వలను సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది...
### అయినా మా అక్రమ ఇసుక రవాణా ఆగదు అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న వైనం...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు/నవంబర్-9/అక్షరం న్యూస్/**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల వ్యాప్తంగా అక్రమ ఇసుక రవాణా ఆగే ప్రసక్తే లేదు అని అంటూ కొందరు ఇసుక వ్యాపారం చేసేవ్యక్తులు బాహాటంగానే అంటున్నారు.నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గొమ్మూరు, తాళ్ల గొమ్మూరు గోదావరి పరివాహక ప్రాంతాల నుండి కొందరు వ్యక్తులు ప్రతిరోజు ఎడ్ల బండి వారి వద్ద నుండి ఇసుకను కొంత డబ్బులు చెల్లించి ఇసుకను కొనుగోలు చేస్తున్నారు. ఇలా కొనుగోలు చేసిన ఇసుకను, వారికి తెలిసిన వారి ఖాళీ స్థలాలలో ఇసుక నిలువలను ఉంచుతూ ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అక్షరం తెలుగు దినపత్రికలో గత రెండు రోజులుగా అక్రమ ఇసుక రవాణా గురించి వార్తలు ప్రచురిస్తుండగా, అటు ఇంటిలిజెన్సీ అధికారులతో పాటు, బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ స్పందించి శనివారం సారపాక ప్రాంతంలో ఉన్న ఇసుక నిలువలను రెవెన్యూ సిబ్బంది సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూర్గంపాడు తాసిల్దార్ ముజాహిద్ మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అయినప్పటికీ కొంతమంది ఈ అక్రమ ఇసుక రవాణాకు అలవాటు పడిన కొందరు వ్యక్తులు, ఇవన్నీ మాకు మామూలే అని, అక్రమ ఇసుక రవాణా సక్రమమే అని, ఏ అధికారులు మమ్మల్ని ఏమి చేయలేరు మా ఇసుక రవాణాను ఆపలేరు అని సవాలు విసురుతున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప, మండలంలో జరిగే అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేయలేరని మండల ప్రజలు అనుకుంటున్నారు.

# బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



# మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..




పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

# బాలింతల ఎముకలకి అంత బలం... ఎలా?

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగి ంచబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



## అజీర్ పండ్లు ఎక్కువగా తింటున్నారా? అయితే చాలా ప్రమాదం..!



అంజీర్‌లో ఉండే ఆక్సిలేట్ శరీరంలో కాల్షియంను సంగ్రహించడం వల్ల కాల్షియం కొరత ఏర్పడే అవకాశం ఉంటుంది. అంజీర్ తినడం వల్ల శరీరంలో సల్ఫైట్ పెరుగుతుంది.దాంతో మైగ్రెయిన్ ఎటాక్ రావచ్చు. అయితే, ఇది అంజీర్ అతిగా తినడం వల్లే వస్తుందని చెబుతున్నారు. అంజీర్‌తో కలిగే ఈ దుష్పరిణామాలు వాటిని అతిగా తిన్నప్పుడే ఉంటాయి.ఏదైనా ఎలర్జీ సమస్యలతో బాధపడేవాళ్లు అంజీర్ తినకూడదు. అంజీర్ తినడం వల్ల వాటి గింజలు పేగులలో చిక్కుకుంటాయి. ఇవి లివర్‌ను దెబ్బతీసే ప్రమాదం కూడా లేకపోలేదు అంటున్నారు నిపుణులు. అంజీర్ అతిగా తినడం వల్ల పళ్లలో కీటాణువులు రావచ్చు. అందుకే మితంగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు.అంజీర్‌లో షుగర్ కంటెంట్ ఉంటుంది. అందుకే అతిగా తింటే మధుమేహం వ్యాధిగ్రస్థులకు మంచిది కాదు. ఐరన్ పుష్కలంగా ఉండే అంజీర్ తినడం వల్ల ఆరోగ్యపరంగా ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయి.అంజీర్ అతిగా తింటే, వాటిలో పీచు పదార్థం కారణంగా గ్యాస్, ఉబ్బరం ఏర్పడుతుంది. సర్జరీ తర్వాత అంజీర్ తింటే, స్టమక్ బ్లీడింగ్ రిస్క్ పెరుగుతుంది. అంజీర్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తింటే షుగర్ పేషెంట్ల ఆరోగ్యం దెబ్బతినవచ్చు.అలర్జీ సమస్యలు ఉన్నవారు అంజీర్ అస్సలు తినకూడదు. ఏదైనా సర్జరీ చేయించుకున్న వ్యక్తులు వీటిని తినే ముందు వైద్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కూడా ఇదే రూల్ ఫాలో అవ్వాలి. డయాబెటిస్ రోగులు అంజీర్‌ను లిమిటెడ్‌గా తినాలి.

## గుడ్లు ఆరోగ్యమే కాదు.. రుచికరం కూడా.. గుడ్లతో యూనిక్ రెసిపీస్..

కొందరు గుడ్లను తినేందుకు ఇష్టపడరు. కేలరీలకు భయపడుతుంటారు. ఒక గుడ్డులో 78 కేలరీలు.. అంటే సుమారు 6 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఇది కండర బలంగా తయారు కావడానకి ఉపయోగపడుతుంటాయి.తక్కువ సమయంలో తయారు చేయగల కొన్ని సూపర్ ఈజీ గుడ్డు వంటకాలు ఎలా చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..క్లాసిక్ గిలకొట్టిన గుడ్లు: క్లాసిక్ గిలకొట్టిన గుడ్డు చేయడానికి, మీకు 1 పెద్ద గుడ్డు, 1/2 గుడ్డు తెలుపు, 1 స్పూన్ అదనపు పచ్చి ఆలివ్ నూనె, 4 వెల్లుల్లి లవంగాలు, 2 పచ్చి మిరపకాయలు, ఉప్పు, మిరియాలు అవసరం. పాన్ వేడి చేసి, నూనె వేసి, అందులో కొన్ని వెల్లుల్లి , పచ్చి మిరపకాయలు వేసి.. గుడ్డు పగలగొట్టి, గుడ్డులోని తెల్లసొనతోపాటు ఉప్పు, మిరియాలు జోడించండి. దీన్ని బాగా ఉడికించి ఆనందించండి. ఈ వంటకం 170 కేలరీలను కలిగి ఉంటుంది.గిలకొట్టిన గుడ్లు: ఈ గుడ్డు వంటకాన్ని సులభంగా తయారు చేయవచ్చు, కేవలం ఒక ఉడికించిన గుడ్డు తీసుకోండి. ఒక గిన్నెలో పచ్చసొనను వేరు చేసి,



తరిగిన క్యాప్సికమ్, పచ్చిమిర్చి, ఉల్లిపాయ, వెల్లుల్లి పొడి, ఉప్పు, రెడ్ క్యాప్సికమ్ జోడించండి. క్రీమీ టచ్ ఇవ్వడానికి, 1 టేబుల్ స్పూన్ తక్కువ ఫ్యాట్ ఫ్రెష్ క్రీమ్ జోడించండి, బాగా కొట్టండి. గుడ్డులోని తెల్లసొనను పూరించండి, పచ్చి కొత్తిమీర , రెడ్ క్యాప్సికమ్ వేసి ఆస్వాదించండి.టమోటా గుడ్లు: ఈ శీఘ్ర వంటకం చేయడానికి, ఒక పాన్ తీసుకొని దానిపై తక్కువ కొవ్వు ఉన్న వెన్నని పూయండి, తరిగిన టమోటాలు వేసి, ఫ్లిప్ చేసి 2 నిమిషాలు అధిక మంట మీద ఉడికించాలి. టమోటాలు ఉడికిన తర్వాత, కొట్టిన గుడ్డును టమోటాలు , కూరగాయలపై పోయాలి, ఉప్పు, మిరియాలు చల్లుకోండి. ఒక మూతతో కప్పి, ఒక నిమిషం ఉడికించి, మీకు ఇష్టమైన పానీయంతో ఆస్వాదించండి. మీరు దానిని కొన్ని పనీర్ ముక్కలతో కూడా టాప్ చేయవచ్చు. ఎగ్ వైట్స్ చాట్: 3 గుడ్డు తెల్లసొన, 1/2 కప్పు ఉడికించిన చిక్‌పీస్, కొన్ని ఉల్లిపాయలు, కొన్ని టమోటాలు, 1 టేబుల్ స్పూన్ తడిసిన పెరుగు.. 1 టేబుల్ స్పూన్ గ్రీన్ చట్నీతో ఒక సాధారణ దేశీ చాట్ సిద్ధం చేయండి. గుడ్డులోని తెల్లసొన, కూరగాయలు, చిక్‌పీస్‌ని వేసుకోండి. పెరుగు, గ్రీన్ చట్నీ జోడించండి. కొత్తిమీర తరుగుతో అలంకరించి సర్వ్ చేసి ఆనందించండి.


# గోరింట పండింది!

'మందారంలా పూస్తే మంచి మొగుడొస్తాడు... గన్నేరులా పూస్తే కలవాడొస్తాడు...' అంటూ అరచేతి మీద పండిన గోరింట రంగును పొగుడుతూ పాటలందు కుంటారు అమ్మాయిలందరూ.ఆ పాటలోని మాటల్లో నిజమెంతున్నా- అరచేతిలో పూసిన ఎర్రటి గోరింటాకు మాత్రం అతివల్ని అందంగా మెరిపిస్తుంది, ఆనందంతో మురిపిస్తుంది. పండుగైనా, వేడుకొచ్చినా, ఆషాఢమైనా... కచ్చితంగా అమ్మాయిల అరచేతుల్లో గోరింటాకు పండాల్సిందే. ఇంకా దాని విశేషాలెన్నో...

బోసి నవ్వుల బుజ్జాయి చిట్టి చేతిలోకి గోరింటాకు పెట్టి ఎర్ర జాబిలిని తెప్పిస్తే, పట్టుపావడాతో ముస్తాబైన అమ్మాయి అరచేతుల నిండా వంపులు తిరిగిన పూల తీగల మెహందీ డిజైన్ వేస్తే, కాబోయే పెళ్లికూతురు ముస్తాబులో సిందూరంలా పండిన పెళ్లి పల్లకీ హెన్నాను భాగం చేస్తే... చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. అంతగా అందంలో భాగమైంది కాబట్టే- పిల్లల నుంచి పెద్దల వరకూ గోరింటాకు మీద అంతలా మనసు పారేసుకుంటారు. ప్రతి అలంకరణలోనూ మెహందీనీ జతచేసుకుంటారు. ఈ ఇష్టాన్ని రెట్టింపు చేయడానికే సరికొత్త మెహందీలూ, హెన్నా పరికరాలూ, గోరింటాకు ఉత్పత్తులూ వచ్చేశాయి. ఇంత డిమాండు ఉన్న ఈ గోరింటాకు ఎక్కడి నుంచి ఎక్కువగా వస్తోందీ... ఇప్పుడే ఎందుకు పెట్టుకోవాలి... చూద్దాం రండి!హెయిర్ డైల్లోని రసాయనాలు- జుట్టుకీ, చర్మానికీ హాని చేస్తాయంటూ చాలామంది సహజ హెయిర్‌ప్యాకుల్ని వేసుకుంటారు. అందుకు గోరింటాకు పొడిని తయారుచేసుకుని ఇనుప పాత్రలో టీ లేదా కాఫీ డికాక్షన్ లాంటివి కలిపి ఆ ప్యాక్‌ని సిద్ధం చేసుకోవాలి. ఆ తతంగమేమీ లేకుండా కావాల్సినప్పుడు క్షణాల్లో హెన్నా ప్యాక్ వేసుకునేలా 'హెన్నా పేస్ట్' వచ్చింది. కావాలంటే ఉసిరి, మందార, మెంతి... ఇలా ఇతర పొడులతో కలిపి పెట్టుకోవడానికి హెన్నా పౌడరూ అందుబాటులో ఉంది. వీటితోపాటూ వేడినీళ్లు పోస్తే పేస్టులా తయారయ్యే 'నేచురల్ హెన్నా హెయిర్ డై క్యూబ్స్' కూడా ఉన్నాయి. అంతేకాదు, గోరింటాకులోని ఔషధగుణాలతో వెంట్రుకలు- మెరుపూ, మృదుత్వాన్నీ సంతరించుకుంటాయంటూ మార్కెట్లోకి రకరకాల 'హెన్నా హెయిర్ ఆయిల్స్, షాంపూలూ, సబ్బులూ' వచ్చాయి. సహజసిద్ధమైన ఈ



గోరింటాకు ఉత్పత్తుల్లో మన అవసరాన్ని బట్టి ఎంచుకోవచ్చు. ఒకసారి అమ్మను అడిగి చూడండి... ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడానికి ఎంత శ్రమ పడేవారో. ఆకు కోసుకు వచ్చి, రోట్లో రుబ్బి చేతులకు పెట్టేవారు. అలా పెట్టాక అది ఎర్రగా పండాలంటే కొన్ని గంటలు కదలకుండా కూర్చుని ఓపిగ్గా ఎదురు చూడక తప్పేది కాదు. అయితే కాలంతోపాటే గోరింటాకు మారుతూ వచ్చింది. క్షణాల్లో చేతుల మీద సరికొత్త డిజైన్లను తీసుకొచ్చే 'కోన్'లా తయారైంది. అంతేనా ఆ డిజైన్లలోని వైవిధ్యాన్ని రంగుల్లో చూపించడానికి 'కలర్ హెన్నా కోన్స్'లానూ వచ్చేసింది. 'మెహందీ ఎప్పుడూ ఎర్రగానే పండాలా వేసిన డిజైన్లకు తగ్గట్టు ఆకులు పచ్చగా, పువ్వులు రంగుల్లో పండితే బాగుంటుంది కదా' అని ఏ అమ్మాయి గట్టిగా కోరుకుందో కానీ- ఆకుపచ్చ, గులాబీ, నీలం... ఇలా రంగు రంగుల్లో ఈ కలర్ కోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంకా అమ్మాయి అరచేతులకు అదనపు మెరుపులు తెచ్చే గోటి రంగుల్లోనూ ప్రత్యేక ఆకర్షణగా మెరిసిపోతూ గోరింటాకు- 'నెయిల్ హెన్నా'లా మారింది. చేతిలో మెహందీ డిజైన్లు పెట్టుకున్నట్టే గోళ్లకూ ఈ నెయిల్ హెన్నాను అద్దితే చాలు. ఎరుపు, ముదురు ఎరుపు, మెరూన్ రంగుల్లో చేతి గోళ్లు ఆకట్టుకుంటాయి.



# ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు..

## నిఫ్టీ ఏ 25,259

అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి.ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 40.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 82,504 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ 17.90 పాయింట్ల నష్టంతో 25,259 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.94 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. కొటక్ మహీంద్రా, గ్రాసిమ్, కోల్ ఇండియా, డాక్టర్ రెడ్డీల్యాబ్స్, టైటాన్ షేర్లు నష్టాల్లో ఉన్నాయి. సోమవారం విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.1,735 కోట్లు, దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.356 కోట్ల మేర కొనుగోళు జరిపారు.ఆసియా పసిఫిక్ మార్కెట్లు మంగళవారం మిశ్రమంగా కొనసాగుతున్నాయి. జపాన్ నిక్కీ 0.24శాతం, దక్షిణకొరియా కోస్పి 0.11శాతం లాభాల్లో ఉండగా.. ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.11శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.12శాతం మేర నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి.

## పేట చౌదరి చెర్వులో చేపపిల్లలు వదిలిన.. ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



మెదక్ బ్యూరో/పెద్దశంకరంపేట్ /నవంబర్ 09(అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ మండల కేంద్రంలోని చౌదరి చెరువులో చేప పిల్లలను విడుదల చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి..

శనివారం టిజీఎఫ్సీఎఫ్ చైర్మెన్ ఛైర్మెన్ మెట్టు సాయి కుమార్ చేపపిల్లలు వాదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్ల విడుదల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారాన్నారు. ముదిరాజుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయామని అంతేకాకుండా కుల వృత్తులు వారు ఆర్థికంగా ఎదిగేందుకు మ ప్రభుతం కృషి చేస్తుంది అని అన్నారుమత్స్య అభివృద్ధి మరియు స్టేట్ సెక్టర్ పథకం ద్వారా 100% రాయితీ పై చేప పిల్లలను విడుదల చేసేందుకు మ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది అలాగే చేప పిల్లలను పెంచిన తరువాత వాటిని అమ్ముకోడానికి కూడా వాహన సౌకర్యం కూడా మా ప్రభుత్వం కల్పిస్తుంది అని ఎమ్మెల్యే గారు అన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అదుకోవడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే గారు అన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు సురేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ,మధుసూధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,నారా గౌడ్, సంగమేశ్వేర్ సెట్, రాజశేఖర్ రెడ్డి,పెరుమాళ్ గౌడ్,సంతు సెట్, గంగా రెడ్డి,కుంట్ల రాములు మాజీ సర్పంచ్,సంగయ్యా మాజీ ఉప సర్పంచ్,సాయి రెడ్డి,రాజు మాజీ ఎంపీపీ,చందర్ మాజీ సర్పంచ్,కుమార్,శశిధర్ రెడ్డి,శభాష్ గౌడ్,వీర గౌడ్,నరేష్ మాజీ సర్పంచ్,భను గౌడ్,మహేష్ గౌడ్,పున్నయ్య,పోచయ్య మత్స్య కర సంఘం అధ్యక్షుడు,ప్రతాప్ గౌడ్,చాకలి నారాయణ,మాణిక్యం,శ్రీశైలం మాజీ సర్పంచ్,శీను మాజీ సర్పంచ్,గోవింద్ రావు, మంద మల్లేశం, విఠల్ రావు,మల్గొండ శేకర్,కంట్ల శీను,మత్స్యకర సంఘం, మరియు జిల్లా మత్స్య శాఖ అధికారులు మరియు తదితర మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు...

## జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్..



పంచాయితీలకు నిధులు, విధులు, అధికారాలు ఇవ్వాలి... రాజేంద్రప్రసాద్ డిమాండ్.

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ సమావేశాలు శనివారం ఉదయం ఖమ్మం నగరంలో కోణార్క్ హెూటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేందర్ అధ్యక్షతన ప్రారంభమైనవి.బిఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్ , తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి హాజరయ్యి ప్రసంగించారు.

ముఖ్యఅతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్ ప్రారంభోపన్యాసం చేస్తూ "గ్రామపంచాయతీలకు, మండల పరిషత్తులకు,

జిల్లా పరిషత్తులకు దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ రాజ్యాంగం ప్రకారం ఇవ్వవలసిన నిధులు విధులు అధికారాలు తక్షణమే ఇవ్వాలని" రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. ఇంకా భారత రాజ్యాంగంలో పేర్కొన్న 73,74వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 %+%, 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలను పంచాయతీలకు తక్షణమే బదిలీ చేయాలని రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. "చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ఇవ్వవలసిన నిధులు, విధులు, అధికారాలు ఇవ్వకుండా ప్రభుత్వాలు గ్రామపంచాయతీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని" రాజేంద్రప్రసాద్ విమర్శించారు ."గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం పంచాయతీరాజ్ సంస్థల మనుగడ కోసం సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు ఏకమై ప్రజాస్వామ్య బద్ధంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని" రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు.సమావేశాలకు అధ్యక్షత వహించిన తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేందర్ ప్రసంగిస్తూ "భారతదేశంలోని 2లక్షల 30 వేల గ్రామాల, 90 కోట్ల గ్రామీణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ ఛాంబర్ ని దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ విస్తరింపజేసి ఐక్య ఉద్యమాలు చేయవలసిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని, అందుకోసం ఆంధ్ర, తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ నాయకులు దేశవ్యాప్తంగా పర్యటించి కృషి చేయాలని" పిలుపునిచ్చారు.పిదప తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ "భారతదేశం ఆత్మ గ్రామాలలో ఉందని మహాత్మా గాంధీ చెప్పారని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన కోసం అందరం చిత్తశుద్ధితో కృషి చేయాలని, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, గ్రామీణ ప్రజలకు న్యాయం జరుగుతుందని" సత్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆం. ప్ర. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ఆంధ్ర ,తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ల ప్రధాన కార్యదర్శులు బిరు ప్రతాపరెడ్డి, బాదేపల్లి సిద్ధార్థ్, ఉపాధ్యక్షులు బి అశోక్ రావు, ఏ.రామకృష్ణ, ఎట్కా.వినోదరాజు, వి.ముత్యలరావు, ఏస్.సుబ్బరామయ్య, కార్యదర్శులు ఏస్.శ్రీశైలం, సిహెచ్ ధనుంజయ్ యాదవ్ మొ,, లగు వారు ప్రసంగించినారు. సమావేశానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి మీద పోలీసుల దుశ్చర్యను ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం... దళిత బంధు సాధన సమితి



గంగారం మండలం అధ్యక్షులు దుర్గం మురళిలి

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్ 9 (అక్షరం న్యూస్) గంగారం మండల దళిత బంధు లబ్ధిదారుల తరఫున పోరాటం చేస్తూ వారికి అండగా నిలిచిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారి అరెస్టును తీవ్రంగా మండలం కమిటీ తరపున ఖండిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం దళితుల కోసం పోరాడే నాయకుల పట్ల ఇలా దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదు.శాంతియుతంగా దళిత బంధు లబ్ధిదారుల దరఖాస్తులు స్వీకరించడానికి వచ్చిన ఒక ఎమ్మెల్యేని ఇంతగా పోలీసుల ద్వారా నిర్బంధించి భయపెట్టే ప్రయత్నం చేయడం దుర్మార్గం అని అన్నారు..కచ్చితంగా కౌశిక్ రెడ్డి గారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దళిత బంధు లబ్ధిదారులు అందరి పక్షాన అండగా ఉంటాం దళితుల కోసం పోరాడే ఏ నాయకుడైన పార్టీలకు అతీతంగా కాపాడుకుంటాం అని వారు తెలిపారు.

ప్రభుత్వం దళితుల అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే దళిత బంధు రెండో విడత నిధులు విడుదల చేయండి తప్ప కవ్వింపు చర్యలు పక్కకు పెట్టి ఇప్పటికైనా రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన... అనైతికమైన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...



ఎమ్మెల్సీ %ഥ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్

పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్ డిమాండ్..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9( అక్షరంన్యూస్)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి %ഥ% బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అతనిపై తక్షణమే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేసిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎంఎల్ఏ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా ముఖ్య నాయకులు.అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజల ఆలోచనలను ఏం మార్చడం కోసం అనైతిక వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుంది.

రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి సుకుంటూ, క్షమాపణలు చెప్పకపోతే తగిన గుణపాఠం చెప్పక తప్పదు.ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు అమలు చేసి వారి చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని హితవు పలికారు.అధికారం ఉంది కదా అని విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి తీరును మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బిజెపికి రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధం ఏమిటో రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలిపిన శుభాకాంక్షలు తోనే తేలిపోయిందని , రేవంత్ రెడ్డికి కనీసం కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ పెద్దలు ఏ ఒక్కరు శుభాకాంక్షలు తెలుపుకపోవడం ఆ పార్టీలో రేవంత్ రెడ్డికి ఉన్న గౌరవాన్ని తెలిపాయని, ఇకనైనా తీరును మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు ప్రారంభించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, బి.ఆర్.ఎస్ పార్టీ మండల ఆధ్యక్షులు బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా శ్రీనివాసరావు, బంక మల్లయ్య, ముత్యాల వెంకటప్పారావు, పగడాల నరేందర్, దేరంగుల బ్రహ్మం, కోటి అనంత రాములు, సద్దాం షేక్, బొడ్డు గ్లోరీ, మద్దెల విజయ్, సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాణి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని వేంసూర్ రోడ్ లో నూతనంగా నిర్మించిన "రాణి సెలబ్రేషన్స్ ఏసీ ఫంక్షన్ హాల్" ను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమాని తోట గణేష్ , సుజలా రాణి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు మంత్రి పొంగులేటిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, జారె ఆదినారాయణ , రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలి...



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ

స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర మోహన్

ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు

చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ స్పెషల్ ఆఫీసర్సురేంద్రమోహన్, పరిశీలించారు ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని అన్నారు. పండించిన పంటను దళారులకు అమ్ముకోకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ కల్పిస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ చందన్ కుమార్ చందన్ కుమార్,

సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

## చివర గింజ వరకు కొంటాం...



మద్దతు ధర ఇస్తాం... రైతులు అధైర్య పడొద్దు..

డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ...

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో

కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కులను పంపిణీ..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

కూసుమంచి : రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ/షాదీ ముబారక్ చెక్కులను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, అదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్ కు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ అభివృద్ధి అంశాలపై అఖిల పక్ష నాయకులతో చర్చించిన... వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

వైరా పట్టణ అభివృద్ధి పనులపై ప్రణాళిక

అంశాలపై అఖిల పక్ష నేతలతో చర్చించారు.

వైరా పట్టణ అభివృద్ధి కొరకు అఖిల పక్ష నేతలు కలిసికట్టుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మా సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతి, టీడీపీ మండల అధ్యక్షులు కిలారీ సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు, న్యూ డెమోక్రసీ యలదండి బాబు, మరియు వైరా మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులు, మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ చింత వేణు, వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్ సాగర్, మున్సిపాలిటీ డిఈ, నరేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## బాధలు మావి... వసూళ్లు వాళ్ళవి




చందా పేరుతో పదిలక్షల వసూళ్లు...
డబ్బులు అడిగినందుకు గెంటివేత..
పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం
విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు...

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

కరెంటు షాక్ తో 70% కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకును కాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం, కొడుకు ప్రాణాలు కాపాడుకోవడం కోసం హైదరాబాదు వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి.

ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు. ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భరత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70% శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్ లు ఉన్నారు.

## షవర్మ తిని ఆస్పత్రిపాలైతున్న ప్రజలు... పట్టించుకోని సంబంధిత అధికారులు...




అక్షరంన్యూస్ : అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట లోని గ్రిల్ హౌస్ లో షవర్మ తిని పలువురు అస్వస్థతకి గురయ్యారు. ఇటీవల గత నెలలో ఇదే ఆహారశాలలో షవర్మా తిన్న పలువురు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రి పాలయ్యారు. దీంతో ఆహార భద్రత అధికారులు ఆహారశాలను మూసివేయగా, తిరిగి రెండు రోజుల క్రితం ఆహారశాలను తెరిచి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఇదే క్రమంలో ఓల్డ్ ఆల్వాల్ సూర్య నగర్ కాలనీకి చెందిన రాజు,బాలసుబ్రహ్మణ్యం లు రెండు రోజుల క్రితం గ్రిల్ హౌస్ లో షవర్మ తిన్నట్లు తెలిపారు. షవర్మ తిన్న కొన్ని గంటల్లోనే వాంతులు, విరోచనాలు కావడంతో స్థానిక ఆసుపత్రిలో చేరినట్లు తెలిపారు.నాలుగు రోజుల క్రితం షావర్మ తినగా ఇప్పటికీ కడుపులో మంట మండుతూ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి ఆహారశాలల పట్ల ఆహార భద్రత అధికారులు చర్యలు తీసుకొని మూసివేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మహాయజ్ఞంలా కొనసాగుతున్న మన ఊరు మన బాధ్యత కార్యక్రమం..



గ్రామాల పునర్జీవనమే లక్ష్యం.. బీపీ నాయక్
వందల మందికి స్ఫూర్తి నింపే కార్యక్రమం,
అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తాం.. ఎంపీఓ వీవీ శాస్త్రి

ఖమ్మం/వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

బోనకల్: పరిసరాల పరిశుభ్రతకు, సామాజిక బాధ్యతకు అనుసంధానంగా, గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కార్యక్రమం

మన ఊరు మన బాధ్యతలి రెండవ శనివారంకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయంగా మొదలుపెట్టిన ఈ కార్యక్రమం మహా యజ్ఞముల కొనసాగుతుందని, ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎవరు అడ్డు వచ్చినా ఈ బృహత్కర కార్యక్రమం ఆగదని, గ్రామాలకు పునర్జీవనం తీసుకొచ్చే ఆశయాన్ని ఆపలేరని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక ఎస్సీ కాలనీ వీధుల నుండి గ్రామ బొడ్రాయి వరకు పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమం పిలుపుమేరకు ఎంతోమంది గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కదం కదం తొక్కి వీధులను పరిశుభ్రం చేయడంలో సహాయ సహకారాలు అందించారు. ఈ మార్పు చాలా ఆనందాన్నిచ్చిందని తెలియజేశారు. కార్యక్రమం కొనసాగుతుండగా మండలం పంచాయతీ అధికారి వ్యాకరణ వెంకట శాస్త్రి వచ్చి కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు, ఇది చాలా మంచి పని అని, వందల మందికి స్ఫూర్తినిస్తుందని కితాబించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను, అన్నెపాక అరుణ్,అన్నెపాక ప్రసాద్, అంతోటి శ్రీను, బాబు, అచ్యుత్ పవన్, అంతోటి చంద్రం, శ్రీను, రాముడు, అనిల్, గోపి, సూరి, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, పాపగంటి వెంకటరత్నం,అన్నపాక సుధారాణి, మంగమ్మ,అన్నెపాక ఏడుకొండలు, రమేష్ నాయక్, గోపి, తరుణ్, హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టెకోలకు రవీంద్ర భారతిలో ఘన సత్కారం...



అభినందించిన భారత కల్చరల్ అకాడమీ..
ప్రశంసించిన తెలుగు టెలివిజన్ రచయితల సంఘం..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్యకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో శనివారం ఘన సత్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో ప్రజా కవి కాళోజి కవితల పోటీ సందర్భంగా ప్రముఖ కవయిత్రి ఎస్ రత్నలక్ష్మి నిర్వహణలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కట్టెకోల పాల్గొని 'యుద్ధం ప్రశ్నార్థకం' శీర్షికన రచన చేసిన కవితను ఆలపించారు. ప్రపంచ దేశాలలో జరుగుతున్న యుద్ధాల అమానవీయ చర్యలను ఉదాహరిస్తూ ప్రజలను ఆలోచింపచేసే విధంగా రచన చేశారని పలువురు అభినందించారు. కవి సమ్మేళనం అనంతరం భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్ కుమార్, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం అధ్యక్షులు ఇనుముల ప్రేమ్ రాజు, నిర్వహణ కార్యదర్శి, శ్రీ మౌనశ్రీ మల్లిక్ చైర్మన్ సాధనాల వెంకటస్వామి నాయుడు, హైకోర్టు న్యాయవాది ఫణిందర్ రావు, రఘునందన్ రావు తదితరులు కట్టెకోలను మెమెంటోతో ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా నరసయ్యను భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం నిర్వాహకులు అభినందించారు.

## జవహర్ నగర్ లోని బహుళ అంతస్తుల నిర్మాణాలను ఆపేదెవరు???



మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు బాధ్యత లేదా ?

అక్షరంన్యూస్, జవహర్ నగర్ :

అక్రమ నిర్మాణాలకు అడ్డగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక కాలనీ లలో మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థుల నిర్మాణాలు కోకోళ్ళలుగా కొనసాగుతున్నా, కనీసం కన్నెత్తి చూడని అధికారులే లేరని స్థానిక ప్రజలు మండిపోతున్నారు. పేద ప్రజలు చిన్న చిన్న రూములు కట్టుకుంటే ఆగమేఘాల మీద అన్ని శాఖలకు సంబంచిన అధికారులు వచ్చి అక్రమ నిర్మాణాలంటూ కూల్చివేస్తారు. జవహర్ నగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది మాత్రం బహుళ అంతస్తుల నిర్మాణాల వైపు కన్నెత్తి కూడా చూడరని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న చిన్న రేకుల రూము, షెడ్డులు వేసుకుంటే అనుమతులు లేవు అని వాటిని నిర్ధాక్షణంగా కూల్చి వేస్తారు. బడా బాబులు బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతుంటే మాత్రం చూసి చుకుండా వదిలేస్తార అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేదలకో న్యాయం పెద్దలకో న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. ఇప్పటికైనా ఇలాంటి బహుళ అంతస్తుల నిర్మాణాలపై మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి తగు చెర్యలు చేపట్టి అందరికి సమాన న్యాయం చేకూర్చాలని జవహర్ నగర్ ప్రజలు సంబంధిత ప్రభుత్వ అధికారులను కోరుతున్నారు.

## పేద విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయం...



బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాయల కిరణ్

ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా:- నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాయల కిరణ్ అన్నారు. శనివారం వైరా మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో గల జీఎస్ఎస్ డే కేర్ సెంటర్ నందు విద్యనభ్యసిస్తున్న వందమంది విద్యార్థిని విద్యార్థులకు గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా గ్రేస్ సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు బాగా చదువుకుని గ్రామానికి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోదుగు వెంకటేశ్వర్లు,సెంటర్ ఇంచార్జ్ మోదుగు వినోద్ కుమార్, సంస్థ సిబ్బంది మురళీ కృష్ణారెడ్డి, టీచర్లు నవీన్ కుమార్, మహబూబ్ బి, మనీ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సాయం...




ఖమ్మం/వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డిప్లమా చదువుతున్న విద్యార్థిని కోడూరి వైష్ణవికి 16 వేల రూపాయలను ఫీజులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా సాయి నగర్ లో ఉన్న సాయి మందిరంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పై చదువులు నిమిత్తం విద్యార్థిని విద్యార్థులకు క్లబ్ ద్వారా సహాయ సహకారాలు అందించి ప్రోత్సహించామని పేదతనం చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో అనేక మంది విద్యార్థిని విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిచ్చి వారి చదువులకు తోడ్పడ్డామని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల కలలు నెరవేరాలంటే విద్యార్థులు విద్యార్థులు చదువుల్లో రాణించి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏఈఓ లపై సస్పెన్షన్ ఎత్తివేయాలని...

డిజిటల్ క్రాప్ సర్వే సమస్యలను మంత్రికి వినిపిస్తూ..
వినతి పత్రం మంత్రి పొంగులేటికి అందజేసిన..
జిల్లా ఏఈఓ ల సంఘం నాయకులు

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)



వ్యవసాయ శాఖలోని డిజిటల్ క్రాప్ సర్వేలో కొన్ని రోజులుగా వ్యవసాయ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై, అలాగే డిజిటల్ క్రాప్ సర్వే చేయట్లేదు అనే నేపంతో రైతు బీమా అనే విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా 65 మందిఏఈఓ ల ఎస్ నీ అకారణంగా సస్పెండ్ చేశారని ఆయనకు తెలిపారు.

రాష్ట్ర యూనియన్లతో జరిగిన చర్చలలో భాగంగా డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వే చేసినప్పటికీ ఈరోజు వరకు వ్యవసాయ శాఖ డైరెక్టర్ చెప్పిన విధంగా సస్పెన్షన్ అయినా ఏఈఓ లను ఎస్ యొక్క సస్పెన్షన్ ఉత్తర్వులను ఎత్తివేయలేదు అని కొంతమందికి మాత్రమే సస్పెన్షన్ రివూక్ చేయడం జరిగిందని కొన్ని జిల్లాలో వారికి కొన్ని రోజులు మాత్రమే శాలరీ చేయడం జరిగిందని చెప్పారు. అని వారికి మిగతా శాలరీ చేయాలని, సస్పెన్షన్ అయినా అందరిని ఏఈఓ లు ఎస్ సస్పెన్షన్ ఎత్తివేయాలని డిజిటల్ క్రాఫ్ సర్వేలో ప్రధానంగా ఎదురయ్యే సమస్యలును పరిష్కరించాలని కోరుతూ నిన్న రాత్రి ఖమ్మంలోని రెవెన్యూ శాఖ మంత్రి క్యాంప్ ఆఫీసులో ఖమ్మం జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులు అందరూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ ల మంత్రి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వారికి సమస్యలను వివరించారు. డిజిటల్ క్రాప్ సర్వేలో అన్ని రాష్ట్రాల్లో అమలు పరుస్తున్న విధానాన్ని మన రాష్ట్రాల్లో కూడా అమలు పరిచే లాగా చూడాలని అలాగే రాష్ట్రవ్యాప్తంగా సస్పెండ్ అయిన అందరి ఏఈఓ ల ఎస్ వి సస్పెన్షన్ ఎత్తివేయాలని మంత్రిని కోరారు. మంత్రి సమాచారానంత అడిగి తెలుసుకోవాలని సమస్యలను విని సానుకూలంగా స్పందించడం జరిగింది. సస్పెన్షన్ ఉత్తర్వుల గురించి నేను పై అధికారులతో మాట్లాడతాను అలాగే ఫ్రీ టైం లో మీ సమస్యల గురించి మిమ్మల్ని పిలిచి చర్చిస్తాను అని చెప్పారు. సమస్యలను విని సానుకూలంగా స్పందించి, పరిష్కరించే దిశగా చూస్తాను అని చెప్పినందుకు మంత్రి కి రాష్ట్ర వ్యాప్తంగా ఏఈఓలు ఎస్ అందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అధ్యక్షు, కార్యదర్శులు షేక్ నాగుల్ మీరా, శ్రీకాంత్, రవీందర్, బాలకృష్ణ, మహేష్, ఆదర్శ్, అయేష,సుష్మ,కావ్య,జిష్ణు ,శివ, అందరు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## వైరాలో నేడు అధికారికంగా ప్రారంభమైన కుల గణన సర్వే..



ఖమ్మం/ వైరా నవంబర్ 9 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సామాజిక ఆర్థిక ఉపాధి కుల గణన సర్వేలో భాగంగా వైరా లో నేడు అధికారికంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించడం జరిగిందని కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు మండల రెవెన్యూ అధికారి కె.వి శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఓ మీరాబి తదితరులు సర్వే నిర్వహిస్తున్న 13వ వార్డు నందలి 14వ బ్లాక్ ఎన్యుమరేటర్ పెనుగొండ ఉపేంద్రరావు చేస్తున్న విధానాన్ని పరిశీలించి సర్వే వేగవంతం కావడానికి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటుగా సంతృప్తిని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, వైష్ణవి తిరుపతమ్మ ప్రజలు పాల్గొని తమ తమ సందేహాలను నివృత్తి చేసుకొన్నారు.

## సమాజంలో దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతకాలం విప్లవ పోరాటాలు ఉంటాయి..




అమరుల ఆశయాల వెలుగులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగిద్దాం....

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9( అక్షరంన్యూస్)

భూమి భుక్తీ విముక్తి సమసమాజస్థాపనకై భారత విప్లవోద్యమంలో పనిచేస్తూ తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుల పోరాటాన్ని కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి ఝాన్సీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ అన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కామేపల్లి మండలం హరిచంద్రపురం గ్రామంలో అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించి అనంతరం జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం గోదావరి లోయ పోరాటాల వెల్లువలో భూమి పోరాటాలకు శ్రీకారం చుట్టి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయలేనటువంటి లక్షలాది ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి పెట్టింది కమ్యూనిస్ట్ విప్లవకారులేనని, ఈ క్రమంలో పేద ప్రజల కోసం పోరాడుతున్న విప్లవకారులను పోలీసులు,భూస్వాములు,

గుండాలు ఏకమై అనేక మంది విప్లవకారులను

పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవకారులు అసమాన త్యాగాలు చేస్తూ ప్రజలకు అవసరమైన భూమి సమస్య, నిరుద్యోగ సమస్య పరిష్కరించబడాలని, దేశంలో ఆకలి మంటలు,దారిద్ర్యం పోవాలని పోరాడి విప్లవకారులు చీకట్లో మగ్గి ప్రజలకు వెలుతురుని పెంచారని అన్నారు. విప్లవకారుల కృషి ఫలితంగానే విద్యా,వైద్యం,

మంచినీటి సమస్య,రాహదారుల సమస్య పరిష్కరించుకొని ప్రజల అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని వారు తెలిపారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఆధిపత్య బ్రాహ్మణీయ భావజాలాన్ని విస్తృత పరుస్తూ ప్రజలను,విద్యార్థులను మూఢత్వం వైపు ప్రయాణించేలా విషపు ప్రయత్నాలు కొనసాగిస్తుందని బిజెపి,ఆర్ఎస్ఎస్ కుట్రలను బట్టబయలు చేస్తూ మతోన్మాదులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమాజంలో దోపిడీ దౌర్జన్యాలు ఉన్నంతకాలం విప్లవకారులు పుడుతూనే ఉంటారని సమాజం కోసం పోరాటాలు చేపడతారని వారు అన్నారు. కులం,మతం విద్వేషాలకు, దోపిడీ పీడన లకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలను నిర్వహిస్తూ సమాజ మార్పులో ప్రజలు భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు మంగీలాల్ కిషన్ సామ్యా వాగ్య ధస్మా సోనీ గాంధీ లాల్ సింగ్ సాల్కు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్ ను, గురుకులాలను కొత్త భవనాలు నిర్మించండి



విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతి..

నారాయణవరపు శ్రీనివాస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు

ఖమ్మం/తల్లాడ నవంబర్ 9 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ

బుర్ర వెంకటేశమును శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే నీ అందజేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అనంతరం ఖమ్మం జిల్లాలోని శిథిల వ్యవస్థకు చేరిన బీసీ సంక్షేమ హాస్టల్స్ ని తొలగించి వాటి స్థలంలో కొత్త భవనాలను నిర్మించాలని అదేవిధంగా ఎటువంటి సౌకర్యాలు లేనటువంటి అద్దె భవనల లో గురుకులాల్ని నడిపిస్తూ విద్యార్థులని మానసిక వేదనకు గురిచేస్తున్నారని తక్షణమే ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలకు విశాలమైన స్థలాలను కేటాయించి కొత్త భవనాలను నిర్మించాలని , పెండింగ్ స్కాలర్షిప్స్ ని వెంటనే విడుదల చేయాలని శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారు వినతి పత్రాన్ని అందించిన వారిలో రాజేందర్ , భూపేష్ సాగర్ ఉన్నారు .

## ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి



ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద కుమార్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 09:

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలని ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారంమండల కేంద్రంలోనీ ఓఫంక్షన్ హాల్ నందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల రఘునాథ పల్లి మండల నూతన కమిటి ఎన్నిక సమావేశం జరిగింది. సమావేశానికి ఎంఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జాతీయ నేతలు బొడ్డు దయాకర్ మాదిగ, వేల్పుల సూరన్నతో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అన్నారు . ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు . ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు.రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచిపెడుతున్నాడని అన్నారు.తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేడు అని ప్రశ్నించారు.కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమలన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని నూతన కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్ వి హెచ్ పిఎస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి కుమార్, , జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ, , ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉదయ్, ధర్షణాల రవి,మచ్చ అబ్బయ్య సుంచు సురేందర, తాళ్ళపల్లి ఎల్లయ్య ,కట్కూరి యాదగిరి, ఐలోని యాదగిరి ,గడ్డం అనంద్ ,మరియు వివిధ గ్రామాలనాయకులు పాల్గొన్నారు.

## రాగంపేట కు చెందిన వ్యక్తి ఆత్మహత్య

చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 09 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం రాగంపేట కు చెందిన నీలం లచ్చయ్య (తండ్రి పేరు రాజయ్య ) వయసు 68 సంవత్సరాలు కులం ముదిరాజ్ ఇతని భార్య 10 సంవత్సరాల క్రితం చనిపోయింది. కొడుకులకు బిడ్డలకు పెల్లిళ్లు అయిపోయి వేరుగా ఉంటున్నారు. మృతుడు ఒక్కడే తన ఇంట్లో ఉంటున్నాడు.గత మూడు నెలల నుంచి తాగుడుకు బానిస అయినాడు,ఒంటరిగా ఉంటున్నాను అని ఎప్పుడూ బాధపడుతూ ఉండేవాడు అదే బాధలో నిన్న శుక్రవారం ఉదయం 6 గంటలసమయంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి స్పృహ తప్పి పడిపోయి ఉంటే మృతిని చిన్న కొడుకు సంతోష్ చూసి మొదటగా కరీంనగర్ ఆసుపత్రికి అక్కడ నుండి వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా వరంగల్లోని ఎంజీఎం హాస్పిటల్ లో సుమారు మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో చనిపోయారని డాక్టర్లు నిర్ధారణ చేసినారు.మృతుని పెద్ద కొడుకు నీలం శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించబడునని చొప్పదండి ఎస్సై అనూష తెలిపారు.

## ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో మొక్కలు నాటిన నెహ్రూ యువ కేంద్రం సభ్యులు

చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 09 (అక్షరం న్యూస్ )

నెహ్రూ యువ కేంద్రము, నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా చొప్పదండి లో మొక్కలు నాటినారు. నవతరం యూత్ అధ్యక్షుడు జాగీరి సాయి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్పడానికి దోహదపడుతుందని సూచించారు.మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా అనూష్,తాడూరి రి శివకృష్ణ,కొత్త అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో 9 వ ,11వ తరగతి లో పరిమిత ఖాళీలకు గడువు తేదీ నవంబర్ 19 వరకు పొడగింపు

చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 09( అక్షరం న్యూస్ )

జవహర్ నవోదయ విద్యాలయము కరీంనగర్ జిల్లాలో 9 వ , 11 వ తరగతిలో పరిమిత సీట్ల ఖాళీల కొరకు ప్రవేశ పరీక్ష కొరకు చివరి తేదీ గడువును నవంబర్ 19 వ తేదీ వరకు పొడగించారని చొప్పదండి లోని జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ పీ. మంగతాయారు తెలిపారు.

దరఖాస్తు చేసుకోవటానికి వెబ్ సైట్ ల వివరాలు :

9 వ తరగతి కొరకు : %ఝ్ట్రజూం::/ఎవంవ్ఎం.అఱఎ.అఱ /2024

%11 వ తరగతి కొరకు : %ఝ్ట్రజూం::/ఎవంవ్ఎంఱఅని.అఱ/2024/అజంశ×/అజం.ఇశ్రీ.11

%ఈ విషయం గమనించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 2025-2026 విద్యా సంవత్సరానికి 9వ 11 వ తరగతి 11వ తరగతి లో ప్రవేశం కొరకు ప్రస్తుతం 8 వ, 10 వ తరగతి విద్యార్థులు ఈయొక్క అవకాశం ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు.

## లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి



లక్నో,నవంబర్ 9 9 అక్షరం న్యూస్ )

కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సెమీహైస్పీడ్ వందే భారత్ రైళ్లపై దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ నుంచి ఉత్తరప్రదేశ్ లక్నోకు వెళ్తున్న రైలుపై రాళ్ల దాడి జరిగింది. ఈ ఘటనలో ఓ యువకుడిని పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. 22546 నంబర్ గల వందే భారత్ రైలు గురువారం లక్నోకు వెళ్తోంది. ఈ క్రమంలో లక్సర్ మొరదాబాద్ రైల్వే సెక్షన్‌లోని ఖరంజా కుతుబ్‌పూర్ గ్రామ సమీపంలోకి రాగానే రైలుపై కొందరు రాళ్లు రువ్వారు. ఈ దాడిలో-6 కోచ్ కిటికీ అద్దానికి పగుళ్లు ఏర్పడ్డాయి. ఈ ఘటనతో రైల్లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనపై లోకో పైలట్ మొరదాబాద్‌లోని కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. ఆర్‌పీఎఫ్‌కు చెందిన బృందం కుతుబ్‌పూర్ గ్రామానికి చేరుకొని ఘటనపై విచారణ చేటప్టింది. ఈ మేరకు 22 ఏళ్ల సల్మాన్ అనే యువకుడిని అరెస్ట్ చేసినట్లు అధికారులు శనివారం తెలిపారు.

## దళిత బంధు నిధులు విడుదల చేసే వరకూ పోరాటం ఆపను

### నన్ను చంపిననా పర్వాలేదు కానీ దళిత బంధు విడుదల చేయండి

### అంబేద్కర్ విగ్రహం వద్ద కౌశిక్‌రెడ్డి నిరసన

### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 9 అక్షరం న్యూస్ )

: నా చేయి విరగొట్టినా పర్వాలేదు.. నన్ను చంపినా హుజురాబాద్ నియోజకవర్గంలోని నా దళితబిడ్డలకు రెండో విడుత దళితబంధు నిధులు విడుదల చేసే వరకు పోరాడుతూనే ఉంటాను అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు రెండో విడుత నిధుల కోసం దళిత సోదరులతో కలిసి పాడి కౌశిక్ రెడ్డి నిరసనకు దిగారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి దాడికి పాల్పడ్డారు. దీంతో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో చేరిన కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇవాళ నా చేయి విరగ్గొట్టినా పర్వా లేదు.. నన్ను చంపినా పర్వాలేదు.. కానీ నా దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ. 12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశాడు. నీవు ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేయిస్తావా..? లాఠీఛార్జ్ చేయిస్తావా..? అని రేవంత్ రెడ్డిపై కౌశిక్ రెడ్డి నిప్పులు చెరిగారు. నన్ను హత్య చేసేందుకు కుట్ర చేశారు. పోలీసుల కుట్రలను నా దళిత సోదరులు అడ్డుకున్నారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాత నన్ను హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. దళిత సోదరులే ఇవాళ నా ప్రాణాలను కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆర్థిక సాయం అడిగితే దాడి చేస్తారా? : కేటీఆర్

దళితులకు దళితబంధు ఆర్థిక సాయం అడిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేస్తారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడి చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం అంటే..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు పని చేస్తున్నారు. మా ప్రభుత్వం వచ్చాక తప్పకుండా పోలీసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారు. అరికెపూడి గాంధీతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ప్రజల కోసం పోరాడుతున్న కౌశిక్ రెడ్డిపై సీఎం దాడి చేయించారు. దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులు ఎవరూ భయపడరు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నాం : హరీశ్‌రావు

హుజురాబాద్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సహాయం చెల్లించాలని కోరడమే కౌశిక్ రెడ్డి చేసినా తప్పా? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు ప్రజాప్రతినిధి అని కూడా చూడకుండా ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? ఇది ప్రజా పాలన కాదు.. రేవంత్ మార్కు రాక్షస పాలన.. కాంగ్రెస్ మార్కు నిరంకుశ పాలన.. ఇందిరమ్మ ఎమర్జెన్సీ నాటి నిర్బంధ పాలన అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మా ఎమ్మెల్యే ఆరోగ్యం, భద్రత పట్ల పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో రాజకీయం

సిమ్లా,, నవంబర్ 9 అక్షరం న్యూస్ )

హిమాచల్ ప్రదేశ్‌లో ప్రస్తుతం సమోసాలపై రాజకీయం జరుగుతున్నది. సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖ్ పాల్గొన్న సీఐడీ కార్యక్రమంలో ఆయన కోసం ఉంచిన సమోసాలు మాయమయ్యాయి. అవి ఆయన భద్రతా సిబ్బందికి చేరాయి. దీంతో సీఎం కేవలం టీతో సరిపెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సమోసాల మాయం గందరగోళంపై సీఐడీ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. కాగా, ఆ రాష్ట్రంలో ప్రతిపక్షమైన బీజేపీ ఈ సమోసా వివాదంపై మండిపడింది. సీఎం కోసం ఉంచిన సమోసాలు కాపాడలేని వారు ప్రజలను ఎలా కాపాడతారని విమర్శించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం జైరాం ఠాకూర్ శుక్రవారం బీజేపీ నేతలు, కార్యకర్తలకు సమోసా పార్టీ ఇచ్చారు. సీఎం

# పాలన అంటే ఆషామాషీ కాదు

- వాన్ని లోపలేద్దా..వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు
- మళ్లీ వందశాతం అధికారంలోకి రావడం ఖాయం
- 11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు

**పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిఎం కెసిఆర్ మాటామంతీ**

గజ్వేల్,నవంబర్9 (అక్షరంన్యూస్)

ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో

కేసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగడని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారు. ఆస్పత్రిలో ఆపరేషన్, విశ్రాంతి కారణంగా కొన్ని నెలలు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం నిర్వహించారు. ఆ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాకపోవడంతో తీవ్ర నైరాశ్యానికి గురయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒక రోజు సమావేశానికి హాజరైన కేసీఆర్.. ఆ తరువాత మళ్లీ జాడ లేకుండా పోయారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ప్రజా క్షేత్రంలోకి వచ్చింది లేదు. వచ్చి మాట్లాడింది లేదు. కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రంలోనే ఉంటూ.. పార్టీ ముఖ్యనేతలు వచ్చినప్పుడు కలుస్తూ.. వారికి కీలక సూచనలు చేస్తున్నారు. దాదాపు 5 నెలల తరువాత కేసీఆర్ మళ్లీ తన నోరు విప్పి.. పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. కాంగ్రెస్ విధానాలను తప్పుపడుతూ.. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ తన పార్టీ క్యాడర్‌లో జోష్ నింపే ప్రయత్నం చేశారు.

# ఎమ్మెల్యే పాడి అరెస్ట్ అప్రజాస్వామికం

**మాజీమంత్రి వేముల ప్రశాంత్ విమర్శలు**

నిజామాబాద్,నవంబర్9((అక్షరంన్యూస్)

దళితబంధు రెండో విడత డబ్బులు విడుదల చేయాలని ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లబ్దిదారులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రశ్నించిన వారందరిపై కేసులు పెట్టడం, దాడులు చేయడమేనా ప్రజా పరిపాలనా అని నిలదీశారు. ఇదేనా మీరు చెప్పిన ఇందిరమ్మ రాజ్యం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పాలన ఎమ్జ్గ÷న్సీ రోజులను తలపిస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఒక శాసనసభ్యుడు అని చూడకుండా ఇంత రాక్షసంగా వ్యవహరిస్తారా అని మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడి.. అదే ప్రజల పక్షాన నిలబడిన ఎమ్మెల్యేపై మీ కనుసన్నల్లోనే పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరిస్తూ ఉంటే ఇక సామాన్య ప్రజలకు మీ పాలనలో రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఎన్ని దాడులు చేసినా, అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బాధ్యులైన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్‌పై అనుచిత విమర్శలు తగవు

సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్9అక్షరంన్యూస్)

: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. ఒక సీఎం ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని విమర్శించారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కాంగ్రెస్ నేతల మాదిరిగా బూతులు మాట్లాడి తమ స్థాయిని దిగజార్చుకోమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి చల్లగుండాలని బీజేపీ కేంద్ర సహాయమంత్రి రోజూ సహకరిస్తూ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఒకరిద్దరు బీజేపీ నేతలు మినహా అందరూ ఊడిగం చేస్తున్న విషయం రోజూ కళ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీల అమలుపై నిలదీయకుండా, కాంగ్రెస్ పార్టీకి కష్టం రాకుండా బీజేపీ కాపాడుతున్నదని విమర్శించారు. పత్తికి మద్దతు ధర కోసం, వరి ధాన్యానికి రూ.500 బోనస్ కోసం బీజేపీ నేతలు, 8 మంది ఎంపీలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ప్రతిపక్షంగా ప్రజల తరఫున నిలదీస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్, కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడతామంటే నోరు మూసుకుని కూర్చునేది లేదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. నిందలు మీరే వేసి, కేసులు మీరే పెట్టి, శిక్షలు మీరే వేస్తారా అని మండిపడ్డారు. ఈ దేశంలో రాజ్యాంగం, న్యాయవ్యవస్థ చనిపోయిందా అని ప్రశ్నించారు. తమకు అధికారాన్ని శాశ్వతంగా ఇచ్చినట్లు, బీఆర్ఎస్‌ను శాశ్వతంగా ఓడించినట్లు కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. కానీ కేసీఆర్ కట్టించిన ఆలయాన్నే రేవంత్ రెడ్డి దర్శించుకున్నారని అన్నారు. ఇంకా వెయ్యి ఏండ్లయినా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం కేసీఆర్‌ను గుర్తుచేస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రజల కోసం నిత్యం పాటుపడే వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. అలాంటి కేసీఆర్‌ను దుర్భాషలాడటమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు.ఒక ముఖ్యమంత్రి అయ్యి ఉండి ప్రతిరోజూ బజారు భాష మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిని రేవంత్ రెడ్డి దిగజారుస్తున్నాడని విమర్శించారు.పాలమూరు బిడ్డవై ఉండి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను 11 నెలలుగా పడావుగా పెట్టావని రేవంత్ రెడ్డిపై నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.

# నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం

అమరావతి,నవంబర్9((అక్షరంన్యూస్)

నైరుతి బంగాళాఖాతంలో ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో రానున్న 36 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2 రోజుల్లో పశ్చిమ దిశగా తమిళనాడు, శ్రీలంక తీరాల మీదుగా ఈ ఆవర్తనం కొనసాతుందని పేర్కొంది. ఈ ప్రభావంతో ఈ నెల 12, 13, 14 తేదీల్లో ఏపీలోని రాయలసీమ, దక్షిణకోస్తా జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు వర్షాలు, మిగతా ప్రాంతాల్లో తేలిక పాటి జల్లులు కురిసే సూచనలున్నాయని వెల్లడించింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

## నెహ్రూ జయంతి నుంచి సోనియా బర్త్‌డే వరకు

ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణ

భట్టి అధ్యక్షతన కమిటీ భేటీ

హైదరాబాద్,నవంబర్9( (మెట్రో ఉదయం)

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై నవంబర్ 14 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా విజయోత్సవాలు నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఏడాదిగా చేసిన పనులను ప్రలజకు వివరించాలని నిర్ణయించారు. ప్రజా విజయోత్సవాలు ఏవిధంగా జరపాలి, ఏ అంశాలపై ప్రచారం చేయాలనే దానిపై విధివిధానాలు రూపొందించేందుకు భట్టి అధ్యక్షతన కేబినెట్ సబ్‌కమిటీ సమావేశమైంది. ఈ మేరకు ఉత్సవాల నిర్వహణపై శనివారం జరిగిన సబ్‌కమిటీ భేటీలో పలు నిర్ణయాలు తీసుకోవడంతోపాటు రోడ్‌మ్యాప్ సిద్ధం చేశారు. దివంగత మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి రోజున ప్రజా విజయోత్సవాలు ప్రారంభించి.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పుట్టినరోజు వరకు నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించింది. విజయోత్సవాల్లో భాగంగా భారీగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ 25 రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలతో పాటు పలు కీలక అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపైనా ప్రజలకు ఈ కార్యక్రమాల ద్వారా వివరించనున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మొదలుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామస్థాయి వరకు ఈ సంబరాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## కౌశిక్ రెడ్డిపై దాడి అమానుషం

**పోలీసుల తీరును తప్పు పట్టిన కెటిఆర్**

హైదరాబాద్,నవంబర్9 అక్షరంన్యూస్)

హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు అమానుషంగా దాడి చేశారని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డి విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. దళితబంధు లబ్దిదారులకు రెండో విడత ఆర్థిక సాయం చేయాలని అడిగితే ఎమ్మెల్యే అని కూడా చూడకుండా పోలీసులు విచక్షణరహితంగా దాడి చేస్తారా అంటూ మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులపై కూడా దాడికి తెగబడటమేనా ఇందిరమ్మ రాజ్యమంటే అని నిలదీశారు. ఇచ్చిన హామీలు అమలు చేయటం చేతగాని దద్దమ్మ రేవంత్ సర్కార్ అని... అడిగిన వారిపై దాడులు చేసే సంస్కృతికి తెరలేపిందని విమర్శించారు. ప్రభుత్వ పెద్దల మెప్పు పొందేందుకు పోలీసులు ఓవరాక్షన్ చేస్తే... తాము వచ్చాక తప్పకుండా మిత్తితో చెల్లిస్తామంటూ హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి అంటే సీఎం రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందన్నారు. ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీస్తున్న కౌశిక్ రెడ్డిపై రేవంత్ రెడ్డి కక్ష పెంచుకున్నారని విమర్శించారు. మొన్న ఈ మధ్యనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే గాంధీతో గుండాగిరి చేయించి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అయినా వెనక్కి తగ్గకుండా ప్రజల కోసం పోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిపై ఈసారి పోలీసుల ద్వారానే రేవంత్ రెడ్డి దాడి చేయించారన్నారు. ప్రశ్నిస్తే భయపడి దాడులకు పాల్పడే ఇంత పిరికి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. కౌశిక్ రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని.. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు బీఆర్ఎస్ సైనికులెవరు భయపడని స్పష్టం చేశారు. కౌశిక్ రెడ్డిపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పోలీసులు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## పోలీసుల అదుపులో కౌశిక్ రెడ్డి

కరీంనగర్,నవంబర్9(:(అక్షరంన్యూస్) కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేశారు. హుజూరాబాద్ నియోజక వర్గంలో దళిత బంధు రెండో విడత రాని వాళ్లు తనకు దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దరఖాస్తు ఇవ్వడానికి వచ్చిన వారితో కలిసి స్థానిక అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ధర్నాకు కౌశిక్ రెడ్డి యత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, దళితుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందుకు నిరసనగా వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారిపై దళిత కుటుంబాలు బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

## మహిళ హోంమంత్రిగా ఉన్నా ఆగని దారుణాలు

**మండిపడ్డ మాజీమంత్రి రోజా**

చిత్తూరు,నవంబర్9అక్షరంన్యూస్)

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఆడవారిని వేధించడం అలవాటని, వ్యక్తిత్వ హననంలో చంద్రబాబు సిద్ధహస్తుడని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా ఆరోపించారు. శనివారం ఆమె నగరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో వైఎస్ జగన్, వైసీపీ నాయకులపై దారుణంగా పోస్టులు పెడుతున్న టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతున్నారని విమర్శించారు. ఆడపిల్లలకు, మహిళలకు కూటమి ప్రభుత్వంలో రక్షణ

లేకుండా పోయిందని దుయ్యబట్టారు. మహిళ హోంమంత్రిగా ఉన్నప్పటికీ రక్షణ లేకుండా పోయిందని, అత్యాచారాలు, దాడులు జరుగుతుంటే ఆమె ఏం చేస్తున్నారని నిలదీశారు. ఆమెకు మహిళలంటే ప్రేమ, గౌరవం లేదని పేర్కొన్నారు. విశాఖలో మంత్రి అనిత నివాసానికి సమీపంలో గంజాయి సాగు చేయడం సిగ్గు చేటని అన్నారు. మంత్రుల మాటలు కోటలు దాటుతున్నాయి. చేతలు గడప దాటడం లేదని అన్నారు.

## ఆందోళన కలిగిస్తున్న వరుస అత్యాచార ఘటనలు

**ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో మరో ఘటన**

**బాలికపై లైంగిక దాడి..ఆస్పత్రిలో చికిత్స**

ఒంగోలు,నవంబర్9((అక్షరంన్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార, హత్యాచార ఘటనలు కలకలం రేపుతున్నాయి. గడిచిన రెండు నెలలు వ్యవధిలోనే మహిళలు, చిన్నారులపై పదుల సంఖ్యలో లైంగిక దాడులు జరిగాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఘటనలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆడవారిపై అఘాయిత్యాలకు తెగబడితే ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన శిక్షలు విధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం స్వయంగా ప్రకటన చేశారు. ఈ మేరకు కఠిన చర్యలు సైతం తీసుకుంటున్నారు. అయినప్పటికీ వారానికో ఘటన వెలుగు చూస్తూ ఆందోళనకు గురి చేస్తోంది. అత్యాచారాలకు పాల్పడుతూ కామాంధులు పోలీసులకే సవాల్ విసురుతున్నారు. తాజాగా అలాంటి ఘటనే ఒకటి ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై మూడ్రోజుల క్రితం లైంగిక దాడి జరిగింది. ప్రస్తుతం చిన్నారి ఒంగోలు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాలిక ఇప్పుడు మాట్లాడలేని పరిస్థితిలో ఉంది. ఘటనపై చిన్నారి తల్లిదండ్రులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. పోలీసుల ఫిర్యాదులో పాఠశాల ఉపాధ్యాయుడిపై చిన్నారి తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు బాధిత కుటుంబాన్ని ఒంగోలు రిమ్స్ ఆస్పత్రి వద్దకు చేరుకుని మాజీ మంత్రి ఆదిమూలపు సురేశ్ పరామర్శించారు. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లైంగిక దాడి జరిగి మూడ్రోజులు గడిచినా ఇంతవరకూ కేసు నమోదు కాకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసి త్వరగా విచారణ చేపట్టాలని బాధిత కుటుంబీకులు కోరుతున్నారు. తమ కుమార్తెపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని వేడుకుంటున్నారు. ఇటీవల ఏపీలో జరుగుతున్న వరస అత్యాచార ఘటనలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి.

## నేడు పాలమూరులో సిఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్,నవంబర్9**అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఉదయం మహబూబ్‌నగర్‌లో పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఆయన చేయనున్నారు. అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయంలో సిఎం రేవంత్ ప్రత్యేక పూజలు చేయనున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609